


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


పేలుడుపై సమగ్ర విచారణ
- హోంమంత్రి అనిత
9

ప్రజల్లో మత విద్వేషాలు రెచ్చగొడితే తీవ్ర చర్యలు
- భూమనకు మంత్రి సుభాష్ హెచ్చరిక
10




## అధైర్యపడొద్దు.. ఆదుకుంటాం!

*పిన్నెల్లి బాధితులకు సీఎం చంద్రబాబు హామీ*

- సీఎంను కలిసిన ఆత్మకూరు ఎస్సీ కుటుంబాలు
- ఐదేళ్లపాటు ఊరొదిలి బయట తలదాచుకున్నామని ఆవేదన
- ఇళ్లుకూడా ధ్వంసం చేశారని కంటతడి
- గత ప్రభుత్వంలో వైసీపీ నేతల దాష్టీకాలకు గురైనవారికి ధైర్యం చెప్పిన సీఎం
- బాధిత కుటుంబాలకు చేయూతనిస్తామని భరోసా
- ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న సీఎం

2



## బాణసంచా కేంద్రంలో భారీ పేలుడు..

*- ఎనిమిది మంది మృతి*



- సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం
- మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా
- ప్రధాని సహాయనిధి నుంచి మరో రూ.2లక్షల చొప్పున సాయం
- ప్రమాద స్థలాన్ని పరిశీలించిన హోంమంత్రి అనిత

2

మంగళగిరి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని..

## దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

- మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల నెరవేర్చే అవకాశం వచ్చింది
- ఏడాదిలోగా నిర్మాణం పూర్తిచేస్తాం
- మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటన
- చినకాకాని వద్ద వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి లోకేష్

3



మహానాడు కాలనీలో..

## రూ.300 కోట్లతో రిటైనింగ్ వాల్

- జూన్ నుంచి భూగర్భ డ్రైనేజ, గ్యాస్, విద్యుత్ ప్రాజెక్టు పనులు
- రాష్ట్రానికే ఆదర్శంగా మంగళగిరి అభివృద్ధికి ప్రణాళికలు
- మన ఇల్లు - మన లోకేష్ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్
- లోకేష్ చొరవ రాష్ట్రంలో పేదలందరికీ ఉపయోగపడుతోంది: మంత్రి అనగాని

5

## మంగళగిరి ప్రజల ప్రేమ మరువలేనిది



- ఇచ్చిన మాటమేరకు అభివృద్ధి కార్యక్రమాలు
- 365 రోజుల్లో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి, ప్రజలకు అంకితం
- 18 నెలల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం
- అన్నింటా మంగళగిరి నెం.1గా ఉండాలన్నదే నా లక్ష్యం
- మంత్రి నారా లోకేష్ వెల్లడి

6

## తాలివిడత పట్టాల పంపిణీ దిగ్విజయం!

- 5 రోజులపాటు పండుగలా మన ఇల్లు - మనలోకేష్ కార్యక్రమం
- 3,005 మందికి బట్టలు పెట్టి పట్టాలు అందించిన లోకేష్
- గత నేతలకు భిన్నం..మాట నిలబెట్టుకున్న వైనం

7



## దశాబ్దాల కల నెరవేర్చిన దేవుడు లోకేష్!

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మహామనిషి
- జీవితాంతం రుణపడి ఉంటాం
- మా ఎమ్మెల్యేగా ఎప్పటికీ లోకేష్ ఉండాలి
- ఇళ్ల పట్టాలు అందుకున్న మంగళగిరి పేదల కృతజ్ఞతలు

8

# అధైర్యపడొద్దు ఆదుకుంటాం!

## - పిన్నెల్లి బాధితులకు సీఎం చంద్రబాబు హామీ

- సీఎంను కలిసిన ఆత్మకూరు ఎస్సీ కుటుంబాలు
- ఐదేళ్లపాటు ఊరొదిలి బయట తలదాచుకున్నామని ఆవేదన
- ఇళ్లుకూడా ధ్వంసం చేశారని కంటతడి
- గత ప్రభుత్వంలో వైసీపీ నేతల దాష్టీకాలకు గురైనవారికి ధైర్యం చెప్పిన సీఎం
- బాధిత కుటుంబాలకు చేయూతనిస్తామని భరోసా
- ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న సీఎం



అమరావతి (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నేతల దాష్టీకాలకు గురైన పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, ఆత్మకూరు గ్రామానికి చెందిన ఎస్సీ కుటుంబాల వారు సీఎం చంద్రబాబును కలిశారు. ఉండవల్లి నివాసంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేతృత్వంలో ఆదివారం సీఎంను కలిసి గత ప్రభుత్వ హయాంలో తాము పడ్డ కష్టాలను వివరించారు. గ్రామంలోని 127 ఎస్సీ కుటుంబాలు 2019-24 మధ్య వైసీపీ నేతల దాడులు, దౌర్జన్యాలకు గురయ్యాయని సీఎంకు వివరించారు.

గ్రామాల్లో ఉండనివ్వకుండా నాటి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అండతో వైసీపీ నేతలు తమను వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలు కాపాడుకోవడానికి ఐదేళ్ల పాటు గ్రామం వదిలివెళ్లి తలదాచుకున్నామన్నారు. తాము ఊరిలో లేకపోవడంతో ఇళ్లు కూడా ధ్వంసం చేశారని వివరించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...పార్టీ కోసం పోరాడిన ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. దాడికి ప్రతిదాడి చేయడం టీడీపీ సంస్కృతి కాదని, వైసీపీ బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామన్నారు.

వైసీపీ నేతలు ధ్వంసం చేసిన ఇళ్లకు మరమ్మతులు చేయిస్తామని, ఇల్లు లేనివారికి స్థలం కేటాయించి ఇంటిని నిర్మించి ఇస్తామని చెప్పారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం అయ్యే మార్గం చూపిస్తామని హామీ ఇచ్చారు. పాడి, పౌల్ట్రీ పరిశ్రమ ఏర్పాటు చేసి శాశ్వత జీవనోపాధి కల్పిస్తామని అన్నారు. చదువుకున్న యువకులకు శిక్షణ ద్వారా నైపుణ్యాలు పెంచి ఉద్యోగావకాశాలు పొందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆత్మకూరు గ్రామంలోని ప్రతి బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఆత్మకూరు గ్రామంలో తప్పకుండా పర్యటిస్తానని సీఎం అన్నారు. అనంతరం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం తీసుకుని అసెంబ్లీలో బిల్లు ఆమోదింపజేసినందుకు ఎస్సీ కుటుంబాలు సీఎంకు ధన్యవాదాలు తెలిపాయి.

# బాణసంచా కేంద్రంలో భారీ పేలుడు..

**ఎనిమిది మంది మృతి**

- సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం
- మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా
- ప్రధాని సహాయనిధి నుంచి మరో రూ.2లక్షల చొప్పున సాయం
- ప్రమాద స్థలాన్ని పరిశీలించిన హోంమంత్రి అనిత

అనకాపల్లి (చైతన్యరథం): బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించి ఎనిమిది మంది కార్మికులు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో జరిగిన ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ, హోంమంత్రి అనితతో సీఎం ఫోన్‌లో మాట్లాడారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అగ్నిప్రమాద సమయంలో కర్మాగారంలో ఎంతమంది కార్మికులు ఉన్నారని, వారి పరిస్థితి ప్రస్తుతం ఎలా ఉందని సీఎం ఆరా తీశారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని, ధైర్యంగా ఉండాలని అన్నారు. ఘటనపై విచారణ చేసి తనకు నివేదించాలని ఆదేశించారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని అధికారులు సీఎంకు వివరించారు. అత్యవసరమైన అన్ని రకాల వైద్య సేవలు బాధితులకు అందేలా చూడాలని, బాధితుల ఆరోగ్య పరిస్థితిని తనకు ఎప్పటికప్పుడు నివేదించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

కోటవురట్ల మండలం కైలాసపట్నంలోని బాణసంచా తయారీ కేంద్రంలో ఆదివారం సంభవించిన పేలుడులో ఎనిమిదిమంది మృతి చెందగా.. మరో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పేలుడు సమయంలో పరిశ్రమలో 15 మంది ఉన్నట్లు తెలుస్తోంది. బాణసంచా తయారీకేంద్రంలో ఉన్నట్టుండి ఒక్కసారిగా అగ్నిప్రమాదం చోటు చేసుకోవడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురి అయ్యారు. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది , పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం విశాఖ కేజీహెచ్ ఆసుపత్రికి తరలించారు. బాధితులు ఎక్కువమంది తూర్పుగోదావరి జిల్లా సామర్లకోటకు చెందినవారు ఎక్కువమంది ఉన్నారని సమాచారం. వీరంతా బాణసంచా తయారీ కేంద్రంలో కూలీ పని కోసం వచ్చారు. తారాజువ్వల తయారీకి సంబంధించిన ఫ్యాక్టరీలో బాణసంచా తయారీ చేస్తున్న సమయంలో ఈ పేలుడు సంభవించినట్లు తెలుస్తోంది. ఈ పేలుడు ధాటికి ఫ్యాక్టరీ నిర్మాణం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది.



### ప్రభుత్వం అండగా ఉంటుంది: మంత్రి లోకేష్

అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నం బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఎనిమిది మంది మృతిచెందడంపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇదొక దురదృష్టకర ఘటన అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

### స్పీకర్ అయ్యన్న దిగ్భ్రాంతి

కైలాసపట్నంలో భారీ పేలుడు ఘటనపై శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని నర్సీపట్నం ఆర్డీవో రమణను ఆదేశించారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో అవసరమైన బెడ్లు సిద్ధంగా ఉంచాలని, మెడికల్ సిబ్బంది, మందులు, వెంటిలేటర్లు అందుబాటులో ఉంచాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను అప్రమత్తం చేశారు. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తూ, కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

### అత్యంత దురదృష్టకరం: పల్లా

కైలాసపట్టణంలో బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన ప్రమాదంపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పేలుడు ఘటనలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరం, అత్యంత దురదృష్టకరం అన్నారు. ఘటన జరిగిన వెంటనే హోం మంత్రి వంగలపూడి అనిత, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, ఇతర ఉన్నతాధికారులు సంఘటనా ప్రాంతాన్ని పరిశీలించి, భద్రతాపరమైన అంశాలపై సమీక్ష నిర్వహించారని చెప్పారు. గాయపడిన ఆరుగురు బాధితులను విశాఖ కేజీహెచ్‌కి తరలించి అత్యుత్తమ వైద్యం అందించేందుకు వైద్య బృందాలు నిరంతరం శ్రమిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ తరహా ప్రమాదాలు పునరావృతం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన భద్రతా చర్యలపై సమీక్ష జరిపి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

**ఇలాఉంటే కోటవురట్ల ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పీఎం సహాయనిధి నుంచి మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, గాయపడ్డ వారికి రూ.50 వేల పరిహారం ప్రకటించారు.**

### మెరుగైన వైద్యం అందించాలి: మంత్రి సత్యకుమార్

కోటవురట్ల బాణసంచా తయారీ కేంద్రం అగ్ని ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందడంపై వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ విచారం వ్యక్తం చేశారు. అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఘటన గురించి వివరాలు తెలుసుకున్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలదించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరికి యుద్ధ ప్రాతిపదికన చికిత్స అందించాలని ఆదేశించారు.అన్ని రకాల అత్యవసర వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు.

## సత్యసాయి జిల్లాలో రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

అమరావతి (చైతన్యరథం): సత్యసాయి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పరిగి మండలం, ధనాపురం వద్ద ఆటోను గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ఘటనలో రొద్దం మండలం, దొడగట్ట గ్రామానికి చెందిన అలివేలమ్మ, ఆదిలక్ష్మీ, సుంకమ్మ అనే ముగ్గురు మహిళలు మృత్యువాత పడటంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రమాదంలో గాయపడిన మరో 10 మంది క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. హిందూపురం రూరల్ మండలం కోటిపి చౌడేశ్వరిదేవి జాతరకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

చైతన్యరథం

## మంగళగిరి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని..

# దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం








- **మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల నెరవేర్చే అవకాశం వచ్చింది**
- **ఏడాదిలోగా నిర్మాణం పూర్తిచేస్తాం**
- **మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటన**
- **చినకాకాని వద్ద వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేసిన మంత్రి లోకేష్**

మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరిలో నిర్మించనున్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని భారతదేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా మంగళగిరి సమీపంలోని చినకాకాని వద్ద వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి మంత్రి లోకేష్ ఆదివారం శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు కూటమి నేతలు, అధికారులు ఘనస్వాగతం పలికారు. వంద పడకల ఆసుపత్రి సాధన కమిటీ ఆధ్వ ర్యంలో ప్లకార్డులు చేతబూని మంత్రి లోకేష్‌కు స్వాగతం పలికారు. అనంత రం మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్ఛారణల మధ్య కూటమి నేతలతో కలిసి మంత్రి నారా లోకేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భవన నమూనా చిత్రాలను పరిశీలించి నేతలకు వివరించారు. కూటమి నేతలతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. 1984లో స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు వైవీసీ(యార్లగడ్డ వెంకన్న చౌదరి) క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకం వద్ద మంత్రి నారా లోకేష్ సెల్ఫీ దిగారు.

### మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల

ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. వంద పడకల ఆసుపత్రి మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల అన్నారు. ఆ కలను నెరవేర్చే అవకాశం మనకు వచ్చింది. అందరి సహకారంతో ఆసుపత్రిని నిర్మిస్తాం. 1984లో మంగళగిరి పట్టణంలో 30 పడకల ఆసుపత్రి, ఈ ప్రాంగణంలో క్యాన్సర్ ఆసుపత్రికి ఆనాడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు శంకుస్థాపన చేశారు. నాలుగు దశాబ్దాల క్రితం ఆయన శంకుస్థాపన చేసి, మంగళగిరి ఆసుపత్రిని కూడా నిర్మించారు. అందులో లక్షలాది మందికి వైద్యం అందించారు. మంగళగిరి 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని ఇక్కడి ప్రజలను నన్ను కోరారు. ఆసుపత్రి కోసం పోరాడి సాధించుకున్న కమిటీ సభ్యులు కూడా నన్ను కలిశారు. ఇప్పుడున్న స్థలంలో కాకుండా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సువిశాల ప్రాంగణం ఉండాలనే ఆలోచనతో ఈ ప్రాంతాన్ని ఎంపిక చేశామని మంత్రి లోకేష్ తెలిపారు.

### కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా..

వంద పడకల ఆసుపత్రి నిర్మాణంపై అనేకసార్లు సమీక్షించి ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసిన తర్వాతే భవన నమూనాలు ఖరారు చేశాం. ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ఈ వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని తీర్చిదిద్దుతాం. జోనింగ్, స్టాఫింగ్, మెరుగైన సౌకర్యాలు అందిస్తాం. రాజధాని అమరావతి పనులు కూడా ప్రారంభం అయ్యాయి. ఈ ఆసుపత్రికి రద్దీ కూడా బాగా ఉంటుంది. ఆర్థో, డయాలసిస్ సెంటర్ వంటి వాటిని అందుబాటులోకి తీసుకువస్తాం. తలసేమియా చికిత్స విభాగం డీ అడిక్షన్ సెంటర్‌ను కూడా ఏర్పాటుచేస్తాం. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నియోజకవర్గంలో వంద పడకల ఆసుపత్రిని నిర్మించాలని నిర్ణయించారు. అందులో భాగంగా రెండో కేబినెట్ మీటింగ్‌లోనే మంగళగిరికి వంద పడకల ఆసుపత్రిని కేటాయించారని మంత్రి లోకేష్ చెప్పారు.

### అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధే లక్ష్యం

ఒక నిర్ణయం జీవితాన్ని మార్చివేస్తుంది. నా జీవితంలో తీసుకున్న నిర్ణయం మంగళగిరిలో పోటీచేయడం. 2019లో 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. ఆ రోజు నుంచి కసితో పనిచేసి ప్రజలకు దగ్గరయ్యాను. 53వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరాను. మీరు ఎంత మెజార్టీ ఇస్తే అంత బలమొస్తుందని ఎన్నికల ముందు చెప్పాను. ఏపీ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 91వేల ఓట్ల భారీ మెజార్టీతో నన్ను గెలిపించి శాసనసభకు పంపించారు. కేబినెట్‌లో ఎప్పుడు మంగళగిరి ప్రస్తావన వచ్చినా చర్చే ఉండదు. ఏది అడిగినా శాంక్షన్ చేయాలని మంత్రులు నాకు మద్దతుగా నిలుస్తారు. ఇందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మంగళగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తాం. త్వరలోనే పనులు ప్రారంభిస్తాం. ఎన్నికల ముందు మంగళగిరి ప్రజలకు ఇచ్చిన హామీలను పద్ధతి ప్రకారం నెరవేరుస్తున్నాం. మంగళగిరి ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తాం. అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. అందులో భాగంగానే మంగళగిరిని అభివృద్ధి చేస్తామని మంత్రి లోకేష్ వివరించారు.

### మంగళగిరికే నా మొదటి ప్రాధాన్యత

వరుసగా మంగళగిరిలోనే కార్యక్రమాలా.. రాష్ట్రమంతా తిరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. అయితే నా వరకూ మంగళగిరికే మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశాను. 2019 ఎన్నికల్లో నా పరువు పోయింది, ఓడిపోయాను. చాలా మంది నన్ను ఎగతాళి చేశారు. అధినేత చంద్రబాబును కూడా కించపరిచే విధంగా మాట్లాడారు. భారీ మెజారిటీ ఇచ్చి ప్రత్యర్థుల నోట మాట రాకుండా చేసింది మంగళగిరి ప్రజలని చెప్పాను. అందుకే నాకు ఇదే ప్రాధాన్యత అని చెప్పాను. ప్రజలు నాపై బాధ్యత పెట్టారు. గతంలో రచ్చబండలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాం. ఇందులో భాగంగానే ఆసుపత్రి నిర్మాణం, మంగళగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి. భూగర్భ గ్యాస్, భూగర్భ వాటర్ పైప్ లైన్, భూగర్భ గ్యాస్, పవర్ అందిస్తాం. దశాబ్దాలుగా ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత పట్టాలు అందిస్తున్నాం. ఇళ్లు లేని వారికి ఇల్లు నిర్మించి ఇస్తాం. ఇవన్నీ యుద్ధప్రాతిపదికన చేస్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

### మంగళగిరి అన్ని రంగాల్లో నెం.1గా ఉండాలి

మంగళగిరి అన్ని రంగాల్లో నెం.1గా ఉండాలి. ప్రజలపై కూడా బాధ్యత ఉంది. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు సహకరించాలి. మంగళగిరిని చెత్తరహిత నగరంగా నిలపాలి. మంగళగిరిలో వెయ్యి టన్నుల చెత్త బయటపడింది. స్వచ్ఛతలో కూడా మంగళగిరి నెం.1గా ఉండాలంటే ప్రజల సహకారం కావాలి. పారిశుద్ధ్య కార్మికులు కూడా బాగా పనిచేస్తున్నారు. ఏడాది సమయ ఇస్తున్నా. తర్వాత నేనే కర్ర పట్టుకుని తిరుగుతా. ఎవరి ఇంటి ముందైనా చెత్త ఉంటే వారితో పాటు నేను కూడా చెత్త ఎత్తుతా. స్వచ్ఛత, ఆరోగ్యంలో నెం.1గా ఉండాలంటే ప్రజల సహకారం చాలా అవసరం. మంగళగిరి ప్రజలకు డయాబెటిస్, హైపర్ టెన్షన్, కొలెస్ట్రాల్ చాలా ఎక్కువగా ఉంది. ఎన్టీఆర్ సంజీవని క్లినిక్‌ల ద్వారా ఈ విషయం తెలిసింది. ప్రతిరోజూ వాకింగ్ చేయాలని ప్రజలకు చెప్పా. పార్కులు కావాలని అడిగారు. ఇటీవల ఎస్ఎల్ఎన్ పార్క్ ను ప్రారంభించాం. మంగళగిరిలో 30 పార్కులు, చెరువులు అభివృద్ధి చేస్తాం. కల్యాణ మండపాలు నిర్మిస్తామని మంత్రి లోకేష్ వెల్లడించారు.

### ఏడాదిలోగా పూర్తిచేస్తాం

ఏడాది లోగా వంద పడకల ఆసుపత్రిని ఏడాదిలో పూర్తిచేసే బాధ్యత ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావుపైన ఉంది. లేనిపక్షంలో పక్కనే ఉన్న పవనన్నకు ఫిర్యాదుచేస్తా. కమిటీ సభ్యులకు కూడా బాధ్యత ఉంది. పోరాడి తెచ్చుకున్నారు. మీ పర్యవేక్షణలో నిర్మాణం జరగాలి. నాణ్యతలో ఎక్కడా రాజీపడకుండా నిర్మిస్తాం. భారతదేశానికే ఆదర్శంగా వంద పడకల ఆసుపత్రిని తీర్చిదిద్దుతాం. మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల. ఆ కలను నెరవేర్చే అవకాశం మనకు వచ్చింది. అందరి సహకారంతో నిర్మిస్తామని మంత్రి లోకేష్ చెప్పారు.

ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీ దేవి, తెనాలి సబ్ కలెక్టర్ వి.సంజనా సింహా, ఎంటీఎంసీ కమిషనర్ అలీం బాషా, హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ మాజేటి వంశీకృష్ణ, డాక్టర్ కేవీఎస్ సాయిప్రసాద్, డాక్టర్ మాగంటి ప్రసాద్, డాక్టర్ రాజు నాయుడు, డాక్టర్ శ్రావణ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం



# వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన

మంగళగిరి నియోజకర్గంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి మంత్రి లోకేష్ ఆదివారం శంకుస్థాపన చేశారు. మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల అయిన ఈ ఆసుపత్రి నిర్మాణం ఏడాదిలో నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని స్పష్టం చేశారు. ఆసుపత్రిని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఉద్ఘాటించారు.






















## మహానాడు కాలనీలో..

# రూ.300 కోట్లతో రిటైనింగ్ వాల్

- జూన్ నుంచి భూగర్భ డ్రైనేజి, గ్యాస్, విద్యుత్ ప్రాజెక్టు పనులు
- రాష్ట్రానికే ఆదర్శంగా మంగళగిరి అభివృద్ధికి ప్రణాళికలు
- మన ఇల్లు - మన లోకేష్ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్
- లోకేష్ చొరవ రాష్ట్రంలో పేదలందరికీ ఉపయోగపడుతోంది: మంత్రి అనగాని





మంగళగిరి (చైతన్యరథం): కృష్ణానది తీరంలోని మహానాడు ప్రాంతంలో వరద ముంపు నివారణకు 300 కోట్లతో రిటైనింగ్ వాల్ మంజూరైందని, పనులకు త్వరలో శంకుస్థాపన చేస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. మంగళగిరి రూరల్ యర్రబాలెం డాన్‌బాస్కో స్కూలు ఆవరణలో మన ఇల్లు – మన లోకేష్ పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో 5వ రోజు ఆదివారం మహానాడు కాలనీ వాసులకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... మంగళగిరి ప్రజల దశాబ్దాల కల వంద పడకల ఆసుపత్రికి చేసి శంకుస్థాపన చేసి ఇక్కడకు వచ్చానని తెలిపారు. ఈ ఆసుపత్రి గురించి కేబినెట్ మీటింగ్‌లో నేను ప్రతిపాదించినపుడు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో వందపడకల ఆసుపత్రులు నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ఈ రోజు మంగళగిరిలో చేసి ప్రతిపని...రేపు రాష్ట్రమంతటా అమలవుతోంది. భూగర్భ డ్రైనేజి, గ్యాస్, విద్యుత్ కోసం ప్రత్యేక ప్రాజెక్టు మంజూరైంది. జూన్ నెల నుంచి ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తామని మంత్రి లోకేష్ తెలిపారు.

### రెండు వారాల్లో పట్టాలకు రిజిస్ట్రేషన్

2019లో మంగళగిరిలో పోటీచేయాలని నిర్ణయించి, 21రోజుల ముందు ఇక్కడకు వచ్చా. నియోజకవర్గ పరిస్థితులు వగాహన చేసుకునేలోపు ఎన్నికలు పూర్తయ్యాయి, 5300 ఓట్ల తేడాతో ఓడిపోయా, ఓటమి నాలో కసి పెంచింది. మంగళగిరి ప్రజల మనసు గెలవాలని నిర్ణయించుకున్నా. అయిదేళ్లపాటు అహర్నిశలు కష్టపడి సేవలందించా. ఎన్టీఆర్ సంజీవని, ఉచిత మంచినీటి ట్యాంకర్లు, కుట్టుశిక్షణ, మిషన్ల పంపిణీ, మంగళగిరి ప్రీమియర్ లీగ్, పెండ్లికి బట్టలు, కోవిడ్ వస్తే ఆక్సిజన్ సిలెండర్లు, అమెరికా డాక్టర్ల కన్సల్టేషన్ తదితర 26 సంక్షేమ కార్యక్రమాలు సొంత నిధులతో అమలుచేశా. మంగళగిరిలో రచ్చబండ నిర్వహించినపుడు నివసిస్తున్న ప్రాంతంలోనే ఇళ్లపట్టాలు ఇవ్వాలని స్థానికులు కోరారు. ఏడాది పూర్తయ్యే లోపు 3వేల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం పట్టాలు అందజేస్తోంది. కార్యక్రమం ప్రారంభించేటపుడు కూటమి నాయకులు మీవద్దకు వచ్చి కొలతలు తీసుకున్నారు. ఎవరి వద్దా కప్పు కాఫీ తాగలేదు. రాష్ట్రమంతా ఇలా చేయవచ్చా అని ఆలోచించేలా చేశాం. వెయ్యికోట్ల రూపాయల విలువైన ఆస్తి ఇచ్చాం, రెండువారాల్లో పట్టాలకు రిజిస్ట్రేషన్ చేస్తాం, రెండేళ్లలో అమ్ముకునే హక్కు కూడా కల్పిస్తాం. పిల్లలు ఆడుకునేందుకు పార్కులు, చెరువులు అభివృద్ధి చేస్తున్నాం. లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాం. ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చేందుకు పద్ధతి ప్రకారం ముందుకు వెళ్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

### మీరు ఇచ్చిన మెజారిటీ వల్లే అభివృద్ధి పనులు

2019లో నేను ఓడిపోయినపుడు ప్రతిపక్షనేతలు చంద్రబాబుని కూడా అవమానించారు, ఈరోజు మంగళగిరి ప్రజలు ఇచ్చిన మెజారిటీతో ప్రత్యర్థుల నోళ్లకు తాళాలు పడ్డాయి. మీరు నా పరువు కాపాడారు, మంగళగిరి ప్రజలు నాకు ఎంత మెజారిటీ ఇస్తే ఆంత బలమని ఆనాడు చెప్పా. ఈరోజు పోరాడి పనులు చేయించడానికి మీరు ఇచ్చిన మెజారిటీనే కారణం. మంగళగిరి ప్రజలకు సేవ చేయడం బాధ్యతగా స్వీకరించా, మంగళగిరిని నెం.1గా చేయడానికి అహర్నిశలు కష్టపడతున్నా. స్వచ్ఛత కార్యక్రమంలో వెయ్యిటన్నులు వ్యర్థాలు వచ్చాయి. ఇటువంటి కార్యక్రమాలకు ప్రజల సహకారం కావాలి. చెత్త రోడ్లపై వేయవద్దు, రోడ్లపై చెత్తవేస్తే తానే స్వయంగా వచ్చి శుభ్రం చేస్తానని మంత్రి లోకేష్ అన్నారు.

### మంగళగిరి అభివృద్ధికి ప్రణాళికలు

త్వరలో రాజధాని అమరావతి పనులు మొదలవుతున్నాయి. మంగళగిరి నియోజకవర్గానికి ఉజ్వల భవిష్యత్తు ఉంది. మంగళగిరి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. నియోజకవర్గ పరిధిలో పరిశ్రమలు తెచ్చి ఉద్యోగాలు కల్పిస్తా. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా మంగళగిరి పేరు వినపడాలి. ఇందుకోసం శాయశక్తులా కష్టపడతా. కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడిన వ్యక్తి మంత్రి అనగాని ప్రసాద్. మా అమ్మని అసెంబ్లీలో అవమానించినపుడు, రాజధాని బిల్లు ప్రవేశపెట్టినపుడు అనగాని అండగా నిలిచారు. ఆయన సహకారం, ప్రోత్సాహం వల్లే ఇంతత్వరగా పట్టాలు పంపిణీ చేయగలిగా. ఇందుకోసం ఇచ్చిన జీఓ కేవలం మంగళగిరి ప్రజలకేగాక రాష్ట్ర ప్రజలందరికీ ఉపయోగపడింది. ఆయనచూపిన చొరవ మరువలేమని మంత్రి లోకేష్ చెప్పారు.

### లోకేష్ ఎమ్మెల్యే కావడం మంగళగిరి ప్రజల అదృష్టం: మంత్రి అనగాని

కార్యక్రమంలో పాల్గొన్న రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ... నారా లోకేష్ రాబోయే తరాలకు దిక్సూచిగా నిలచే గొప్ప నాయకుడని కొనియాడారు. పండగవాతావరణంలో మన ఇల్లు–మన లోకేష్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. నాయకుడుకి సేవ చేయాలనే చిత్తశుద్ధి, తపన అవసరం. జీఓ నెం.30 రావడానికి కారణం లోకేషే. డిసెంబర్ 24న రెగ్యులరైజేషన్ ప్రతిపాదన తెచ్చారు. ఎటువంటి ఫీజులు లేకుండా పేదలకు పట్టాలు ఇవ్వాలన్నారు. మంగళగిరికే గాక రాష్ట్రానికి మార్గదర్శకులయ్యారు. జీఓ కోసం ఆయన వెంటపడ్డారు, ఇది ఆయన చిత్తశుద్ధికి నిదర్శనం. ప్రతి పేదవాడి కల సొంతిల్లు. నిబంధనలు సవరించి రెండు సంవత్సరాలకే విక్రయ హక్కు ఇచ్చేలా సవరణ కోరారు. పేదవాడికి మేలు చేయాలనే ఆయన తపన అభినందనీయం. లోకేష్ లాంటి నాయకుడు ఎమ్మెల్యే కావడం మంగళగిరి ప్రజలు అదృష్టం. మీ అందరి అండతో ఘనవిజయం సాధించారు. భారీ మెజారిటీతో గెలిపించారు కదా అని ఖాళీగా కూర్చోలేదు. మంగళగిరిలో పేదలున్నారు, వారికి మెరుగైన వైద్యసేవల కోసం వందపడకల ఆసుపత్రి నిర్మించాలని కేబినెట్‌లో అడిగారు. కుప్పంతో పోటీపడి మంగళగిరిని అభివృద్ధి చేస్తున్నారు. మరో నాలుగు దఫాలు కూడా లోకేష్ ఈ ప్రాంత ఎమ్మెల్యేగా ఉండాలి. ఆయనకు మీ ఆశీస్సులు అందించాలి. గతంలో చంద్రబాబు ఐటీ గురించి మాట్లాడితే నవ్వారు. ఈరోజు పీ–4ను ఎగతాళి చేస్తున్నారు. ఆర్థిక అసమానతలు తొలగించడానికే ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు రూపకల్పన చేశారు. ప్రతిపక్ష హోదాలేని నాయకుడు మా గురించి మాట్లాడుతున్నాడు. అసెంబ్లీలో భువనమ్మను అవమానిస్తే జగన్ ఆనాడు నవ్వారు. తప్పుచేసిన వారు సొంతపార్టీ వారైనా శిక్షించాలని నిర్ణయించిన ఆదర్శనాయకులు చంద్రబాబు, లోకేష్ అని అనగాని సత్యప్రసాద్ ప్రశంసించారు.





# మంగళగిరి ప్రజల ప్రేమ మరువలేనిది

- ఇచ్చిన మాటమేరకు అభివృద్ధి కార్యక్రమాలు
- 365 రోజుల్లో వందపడకల ఆసుపత్రి ప్రజలకు అంకితం
- 18 నెలల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం
- అన్నింటా మంగళగిరి నెం.1గా ఉండాలన్నదే నా లక్ష్యం
- మనఇల్లు -మన లోకేష్ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నదే తన లక్ష్యమని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. గత ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించి మంగళగిరి నియోజకవర్గ ప్రజలు తనమీద చూపించిన ప్రేమను జీవితంలో మర్చిపోలేనన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండో కేబినెట్‌లోనే నియోజకవర్గంలో వందపడకల ఆసుపత్రి శాంక్షన్ చేయించి, శంకుస్థాపన చేశానన్నారు. 365 రోజుల్లో నిర్మాణం పూర్తిచేసి ప్రజలకు అంకితం చేస్తానని స్పష్టం చేశారు.. మంగళగిరి నియోజకవర్గం ఎర్రబాలెంలో మన ఇల్లు – మనలోకేష్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం తాడేపల్లి డ్రైవర్స్ కాలనీ, సలాం సెంటర్, ఉండవల్లి సెంటర్, సీతానగరం, పద్మశాలి బజార్‌కు చెందిన 354 మందికి మంత్రి లోకేష్ శాశ్వత ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ఇంటి పట్టాలపై మంగళగిరి ప్రజలకు మాట ఇచ్చా.. జీఓ ఇవ్వాలని రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కోరా. ఎప్పుడూ లేని విధంగా 90రోజుల్లో ఆయన ఫైల్ కేబినెట్ ముందుకు తెచ్చారు. మంగళగిరి నియోజకవర్గంలో భూగర్భ డ్రైనేజి, నీరు, గ్యాస్, విద్యుత్ ప్రాజెక్టును జూన్ నుంచి ప్రారంభిస్తాం. పార్కులు, చెరువులు అభివృద్ధి చేస్తానని చెప్పిన విధంగానే మొదటి పార్కును ప్రారంభించా. కమ్యూనిటీ భవనాలు కావాలని చాలామంది కోరారు. ఎన్నికల సమయంలో 31 కమ్యూనిటీ భవనాలు నిర్మిస్తానని హామీ ఇచ్చా, అందులో 17 భవనాలకు స్థలాలు ఖరారు చేశాం. రెండింటి నిర్మాణాలు ప్రారంభించాం. 18నెలల్లో కమ్యూనిటీ భవనాల నిర్మాణాలు పూర్తిచేస్తాం. గత ప్రభుత్వంలో రోడ్లు ఎంత అధ్వాన్నంగా ఉండేవో చూశాం. మన ప్రభుత్వం వచ్చాక గుంతలు పూడ్చాం. పీపీపీ విధానంలో మంగళగిరి – తెనాలి ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణం చేపట్టాం. వరదల సమయంలో నీరంతా మహానాడు కాలనీలోని ఇళ్లలోకి వచ్చింది. దశాబ్దాలుగా ఇక్కడి ప్రజల రిటైనింగ్ వాల్ కోరుతున్నారు. త్వరలో 300 కోట్లతో కృష్ణానది ఒడ్డున రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని ప్రారంభిస్తామని మంత్రి లోకేష్ వెల్లడించారు.

## 11నెలల్లోనే ఇచ్చిన మాట నిలుపుకున్నా

జీవితంలో అనేక నిర్ణయాలు తీసుకుంటాం, కొన్ని నిర్ణయాలు మన జీవితాన్నే మార్చేస్తాయి. 2019లో మంగళగిరి నుంచి పోటీచేయాలని తీసుకున్నా. ఎన్నికలకు 20రోజుల ముందు రావడంతో అవగాహన చేసుకునేలోపే ఎన్నికలయ్యాయి. 5300 ఓట్లతో ఓడిపోయా. ఓడినరోజు బాధపడ్డా. రెండోరోజు నుంచి నాలో కసి పెంచింది. అయిదేళ్లు కష్టపడి మీ మనసు గెలుచుకొని భారీ మెజారిటీతో విజయం సాధించాలని నిర్ణయించుకున్నా. మీ ఆరోగ్యం కోసం ఎన్టీఆర్ సంజీవని, ఉచిత వాటర్ ట్యాంకర్లు, మహిళలకు కుట్టు శిక్షణ, మిషన్లు ఇచ్చాం. కోవిద్ లో ఆక్సిజన్, మాస్కులు అందజేశాం. పిల్లలు ఆడుకోవడానికి మంగళగిరి ప్రీమియర్ లీగ్‌తో సహా 26 కార్యక్రమాలు చేపట్టాను. ఇప్పుడు కూడా ఆ కార్యక్రమాలు ముందుకు నడిపిస్తున్నాం. నిరుపేదలకు తోపుడుబండ్లు, టిఫిన్ బండ్లు ఇచ్చాం. 2024 ఎన్నికల్లో తిరిగి మీ ముందుకు వచ్చా, గత ఎన్నికల్లో ఓడిన ఓట్లకంటే పదిరెట్లతో 53వేల మెజారిటీతో గెలిపించాలని కోరా. ఎంత ఎక్కువ మెజారిటీ ఇస్తే అంత బలమొస్తుంది, సీఎం, పవనన్నతో పోరాడి నిధులు తెస్తానని ఆనాడు చెప్పా. ఇంటిపట్టాల విషయంలో కొన్ని పట్టాలు సంవత్సరం లోపు ఇస్తామని చెప్పి మాట నిలుపుకున్నా, ఎండోమెంట్స్, రైల్వే భూముల్లో ఉన్న వాటికి మరికొంత సమయం పడుతుంది. అటవీభూమి, ఇరిగేషన్ భూములు ఉంటున్న వారికి ఇంకా ఎక్కువ సమయం పడుతుంది. రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ సహకారంతో 11నెలల్లో 3వేల కుటుంబాలకు బట్టలు పెట్టి పట్టాలిస్తున్నాం. గుండెపై చేయిపెట్టుకొని ఆలోచించండి. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, అధికారులు మీ వద్ద కనీసం కాఫీ కూడా తాగకుండా పనిచేశారు. మీ కోసం అహర్నిశలు కష్టపడుతున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.



## గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా

మంగళగిరి నియోజకవర్గంలో పట్టుదల, కమిట్‌మెంట్‌తో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. మీరు ఇచ్చిన మెజారిటీతో నా బాధ్యత పెరిగింది. మంగళగిరి అభివృద్ధికి సంబంధించి కేబినెట్‌కు వెళ్తే చర్చలేకుండా ఆమోదిస్తున్నారు. మంగళగిరి కోసం తీసుకొస్తున్న జీఓలు రాష్ట్రమంతటా ఉపయోగపడుతున్నాయి. రాష్ట్రంలోని ఇతర ఎమ్మెల్యేలు.. ఎలా చేస్తున్నారో చెప్పాలని నన్ను అడుగుతున్నారు. ఇప్పుడు ఎక్కడికి వెళ్లినా మంగళగిరి పేరే వినపడుతోంది. అభివృద్ధి, సంక్షేమానికి ప్రజల సహకారం అవసరం. స్వచ్ఛ మంగళగిరికి శ్రీకారం చుట్టాం, వెయ్యి టన్నుల చెత్త బయటకు వచ్చింది. దానికి మీరంతా ఫుల్ స్టాప్ పెట్టాలి. పారిశుద్ధ్య కార్మికులు కష్టపడుతున్నారు. స్వచ్ఛతలో మంగళగిరి నెం.1గా ఉండాలి. మౌలిక సదుపాయాలు కల్పించినా, ప్రజల సహకారం లేకపోతే సాధ్యం కాదు. వచ్చే సంవత్సరం నుంచి మంగళగిరిలో తిరుగుతా. మంగళగిరిలో చెత్త కనపడకూడదన్నది నా లక్ష్యం. ఏ రంగంలోనైనా మంగళగిరి నెం.1గా ఉండాలన్నదే నా లక్ష్యం. మంగళగిరి వంద పడకల ఆసుపత్రిపై ఆరుసార్లు అధికారులతో చర్చించి డిజైన్ ఖరారు చేశాం. దేశంలోనే మన ఆసుపత్రి నెం.1గా ఉండాలన్నది నా లక్ష్యం. మంచి చేయడానికి కూటమి సిద్ధంగా ఉంది, ఎమ్మెల్యేగా నేను మీకోసం నిలబడతా, పోరాడతా. మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.







చైతన్యరథం



# తొలివిడత పట్టాల పంపిణీ దిగ్విజయం!

- 5 రోజులపాటు పండుగలా మన ఇల్లు - మనలోకేష్ కార్యక్రమం
- 3,005 మందికి బట్టలు పెట్టి పట్టాలు అందించిన లోకేష్
- గత నేతలకు భిన్నం..మాట నిలబెట్టుకున్న వైనం



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి నియోజకవర్గంలో దశాబ్దాల నాటి సమస్యకు మన ఇల్లు - మన లోకేష్ పేరుతో మంత్రి నారా లోకేష్ పరిష్కారం చూపారు. మంగళగిరి, తాడేపల్లి మండలాల్లోని ప్రభుత్వ భూముల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న 3,005 మందికి తొలివిడతలో శాశ్వత పట్టాలు పట్టాలు అందజేశారు. మంగళగిరి రూరల్ డాన్‌బాస్కో స్కూలు ఆవరణలో 5రోజులపాటు పండుగ వాతావరణంలో నిర్వహించిన పట్టాల పంపిణీ తొలివిడత కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. లబ్ధిదారులందరికీ బట్టలు పెట్టి పట్టాలు అందజేయడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. మొత్తం 5రోజుల కార్యక్రమంలో రత్నాల చెరువు ప్రాంతానికి చెందిన 729 మందికి, మహానాడు -1లో 473, మహానాడు -2లో 441, యర్రబాలెం - 274, కొలనుకొండ - 235, పెనుమాక - 185మంది, పద్మశాలి బజార్ -137, డ్రైవర్స్ కాలనీ - 119, నీరుకొండ - 99, సలాం సెంటర్ - 92, ఉండవల్లి- 82, ఉండవల్లి సెంటర్ - 85, సీతానగరం - 48, ఇప్పటం గ్రామంలో 10మందికి కలిపి మొత్తంగా 3,005 మందికి మంత్రి లోకేష్ చేతుల మీదుగా పట్టాలు అందజేశారు. ఈనెల 3వ తేదీన ఉండవల్లి రజకుల కాలనీకి చెందిన రాజమండ్రి గోవిందు కుటుంబానికి తొలి పట్టాను వారి ఇంటికి వెళ్లి మంత్రి లోకేష్ అందజేశారు. 2వ రోజు 4వ తేదీన యర్రబాలెం డాన్‌బాస్కో స్కూలు ఆవరణలో యర్రబాలెం, నీరుకొండ, రత్నాల చెరువు లబ్ధిదారులకు, 3వ రోజు 7వ తేదీన కొలనుకొండ, పద్మశాలి బజార్, పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం గ్రామాలకు చెందిన వారికి, 4వ రోజు 11వ తేదీన రత్నాల చెరువు, మహానాడు కాలనీకి చెందిన లబ్ధిదారులకు, 5వ రోజు 13వ తేదీన మహానాడు కాలనీ, డ్రైవర్స్ కాలనీ, సలాం సెంటర్, ఉండవల్లి సెంటర్, సీతానగరం, పద్మశాలి బజార్‌కు చెందిన వారికి మంత్రి లోకేష్ శాశ్వత పట్టాలు అందజేశారు. మంగళగిరి నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల్లో నివసించే పేదల కోసం మంత్రి లోకేష్ చొరవతో తెచ్చిన జీఓ 30 రాష్ట్రవ్యాప్తంగా పేదప్రజలందరికీ ప్రయోజనం కలిగించబోతోంది. గత శాసనసభ్యులకు భిన్నంగా లోకేష్ ఇచ్చిన మాట బెట్టుకొని మంగళగిరి ప్రజల ప్రశంసలందుకొన్నారు.





















చైతన్యరథం

# దశాబ్దాల కల నెరవేర్చిన దేవుడు లోకేష్!

**- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మహామనిషి**
**- జీవితాంతం రుణపడి ఉంటాం**
**- మా ఎమ్మెల్యేగా ఎప్పటికీ లోకేషే ఉండాలి**
**- ఇళ్ల పట్టాలు అందుకున్న మంగళగిరి పేదల కృతజ్ఞతలు**

మంగళగిరి (చైతన్యరథం): దశాబ్దాల కల సాకారమై ఉంటున్న ఇంటికి శాశ్వత పట్టాలు చేతికి రావటంతో పేదల్లో ఆనందం పరవళ్లు తొక్కుతోంది. మంగళగిరి నియోజకవర్గంలోని పేదలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఇంటి స్థలాలను క్రమబద్ధీకరించి తొలివిడతలో – 3,005 మందికి బట్టలు పెట్టి మరీ శాశ్వత ఇంటి పట్టాలు అందించారు. ఐదు రోజుల పాటు పండుగ వాతావరణంలో జరిగిన పట్టాల పంపిణీ కార్యక్రమంలో రూ. 1000 కోట్లకు పైగా విలువైన ఆస్తిపై పేదలకు హక్కు కల్పించి పట్టాలు పంపిణీ చేశారు. ఈ క్రమంలో ఎక్కడా అవినీతికి కూడా తావు లేకుండా, లబ్ధిదారుల దగ్గర రూపాయి కూడా తీసుకోకుండా ఈ కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా పట్టాలు అందుకున్న పేదల సంతోషం వర్ణించేందుకు మాటలు సరిపోవు. ఇంటి స్థలాల క్రమబద్ధీకరణ కోసం ఏళ్ల తరబడి ఎదురుచూసిన తమకు నేడు మంత్రి లోకేష్ రూపంలో సాక్షాత్తూ దేవుడే దిగివచ్చి పట్టాలు అందచేసినట్లుగా లబ్ధిదారులు భావిస్తున్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న లోకేష్ లాంటి నాయకుడిని ఇంత వరకూ చూడలేదని చెబుతున్నారు. లోకేష్ చేసిన సాయాన్ని జీవితాంతం మర్చిపోలేమని, మంగళగిరికి శాశ్వతంగా లోకేష్ ఎమ్మెల్యేగా ఉండాలని దీవిస్తున్నారు. పేదల ఆనందం వారి మాటల్లోనే...

### మా కల నెరవేర్చిన లోకేష్ మేలు మర్చిపోం
**-గుర్రపుశాల రమణ, జక్రయ్య, మహానాడు కాలనీ**



27 సంవత్సరాలుగా మహానాడు కాలనీ ప్రాంతంలో నివాసం ఉంటున్నాం. ఏళ్లతరబడి ఎదురుచూస్తున్న మా కలను నెరవేర్చిన లోకేష్ చేసిన సాయాన్ని జీవితం మర్చిపోం. గతంలో నాయకులు ఇచ్చిన మాట తప్పడమేగాక మా ఇళ్లు తీసేస్తామని బెదిరించారు. వారి మాటల కారణంగా ఎన్నోరోజులు నిద్రలేని రాత్రులు గడిపాం. లోకేష్ బాబు మా ఇంటిబిడ్డలా సేవలు అందిస్తున్నారు, ఆనందంగా ఉంది.

### గతంలో అరచేతిలో వైకుంఠం చూపించి ముఖం చాటేశారు
**- నర్రావుల బ్రహ్మయ్య, మహానాడు కాలనీ**

తొమ్మిదేళ్లుగా మహానాడు కాలనీ ప్రాంతంలో నివాసం ఉంటున్నాం. గతంలో ఎమ్మెల్యే ఎన్నికలపుడు అరచేతిలో వైకుంఠం చూపించి ఆ తర్వాత ముఖం చాటేశారు. లోకేష్ చెప్పిన మాట ప్రకారం మాకు పట్టాలు ఇచ్చారు. ముంపు నివారణ కోసం రిటైనింగ్ వాల్ కూడా కట్టిస్తామని చెప్పడం ఆనందంగా ఉంది. మా ప్రాంతంలో తాగునీరు, డ్రైనేజి సమస్య కూడా పరిష్కరించాలి. గతంలో ఎవరూ చేయనివిధంగా మాపై శ్రద్ధ వహిస్తున్న లోకేష్‌కు కృతజ్ఞతలు.





### కుప్పంను మించి మంగళగిరిని అభివృద్ధి చేస్తారు
**-నల్లగట్ల నాగేంద్రమ్మ, శ్రీనివాసరావు, మహానాడు కాలనీ**

మహానాడు కాలనీ ప్రాంతంలో 29సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాం. పట్టాలు ఇస్తామని గతంలో ఎంతోమంది మాటలు చెప్పారే కానీ ఎన్నికలయ్యాక పట్టించుకోలేదు. ఎన్నికల సమయంలో లోకేష్ మా ప్రాంతానికి వచ్చినపుడు పట్టాలు, రిటైనింగ్ వాల్, డ్రైనేజి కావాలని అడిగాం. మేము అడిగినవన్నీ ఒక్కొక్కటిగా చేస్తున్నారు. అటువంటి నాయకుడు ఎమ్మెల్యే కావడం మా అదృష్టంగా భావిస్తున్నాం. ఇదే ఒరవడి కొనసాగిస్తే మంగళగిరిని కుప్పం కంటే మిన్నగా లోకేష్ అభివృద్ధి చేస్తారు. ఇందులో ఎటువంటి అనుమానం లేదు.



### లోకేష్ చెప్పింది చెప్పినట్లే చేస్తున్నారు!
**- ముంగమూరి కాశిలక్ష్మి, రాజయ్య, మహానాడు కాలనీ.**

మహానాడు కాలనీలో 12సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాం. గతంలో ఎన్నికలపుడు వచ్చి కల్లబొల్లి కబుర్లు చెప్పి తర్వాత పత్తా లేకుండా పోయిన నాయకులను చూశాం. లోకేష్ బాబు ఎన్నికల సమయంలో చెప్పింది చెప్పినట్లే చేస్తున్నారు. మా ప్రాంతంలో మున్సిపల్ కుళాయిల్లో నీరు సరిగా రావడం లేదు. కలుషిత నీరు వస్తోంది. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాల్సిందిగా కోరుతున్నాం. రిటైనింగ్ వాల్ కూడా కట్టిస్తామని చెప్పారు, సంతోషంగా ఉంది. లోకేష్ చేస్తున్న సేవకు ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటాం.

### గతంలో ఎన్నికలపుడే నాయకులు కన్పించేవారు
**- అగ్రహారం పాశ్చాబి, మహానాడు కాలనీ.**

1999 నుంచి మహానాడు కాలనీలో నివాసం ఉంటున్నాం. గతంలో ఎన్నోసార్లు నాయకుల చుట్టూ చెప్పులరిగేలా తిరిగినా ప్రయోజనం లేదు. ఎన్నికలపుడు లోకేష్ పట్టా ఇస్తామని చెప్పారు. అయితే ఇంత త్వరగా ఇస్తారని అనుకోలేదు. రిజిస్ట్రేషన్ కూడా చేయిస్తామన్నారు, మేం ఎవరివద్దకు వెళ్లే అవసరం లేకుండానే అధికారులే మా ఇళ్లకు వచ్చి రాసుకున్నారు. త్వరలో రిటైనింగ్ వాల్ కూడా కడతామని చెప్పారు, సంతోషంగా ఉంది. గెలిచాక మా కష్టసుఖాలను పట్టించుకునే నాయకుడ్ని ఇప్పుడే చూస్తున్నాం.



### మళ్లీమళ్లీ ఆయనే మా ఎమ్మెల్యే!
**-పత్రిపల్లి రాజేశ్వరి, మోహన్ రావు, సుందరయ్య నగర్, మహానాడు కాలనీ**

40ఏళ్ల క్రితం మా ప్రాంతంలో విద్యుత్ సౌకర్యం కూడా ఉండేది కాదు. అప్పట్లో ఎన్టీఆర్ మాకు విద్యుత్ స్తంభాలు వేసి కరెంటు సౌకర్యం కల్పించారు. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు లోకేష్ పట్టాలు ఇచ్చి మా జీవితాల్లో వెలుగులు నింపారు. ఇచ్చిన మాట ప్రకారం బట్టలు పెట్టి మరీ పట్టాలు ఇస్తుండటంతో మా నోట మాటరావడం లేదు. లోకేష్ లాంటి నాయకుడ్ని ఇంతవరకు చూడలేదు. మళ్లీమళ్లీ కూడా లోకేష్‌నే మా ప్రాంత ఎమ్మెల్యేగా ఎన్నుకుంటాం, ఎటువంటి అనుమానం లేదు.





### 55ఏళ్ల మా కల నెలవేర్చారు...లోకేష్ చేతల మనిషి!
**- స్వతంత్రకుమార్, ముగ్గురోడ్డు, తాడేపల్లి.**

గత 55ఏళ్లుగా మా కుటుంబం తాడేపల్లి ముగ్గురోడ్డులో నివాసం ఉంటోంది. మా తండ్రి 90ఏళ్లు జీవించి పట్టా కల నెరవేరకుండానే చనిపోయారు. నేను ఇప్పటివరకు 10 ప్రభుత్వాలను చూశాను. ఎంతోమందిని పట్టా కోసం అడిగినా ప్రయోజనం లేదు. లోకేష్ మాటలు చెప్పేరకం కాదు, చేతల మనిషి. 55ఏళ్ల మా కలను కేవలం 10నెలల్లోనే లోకేష్ నెరవేర్చారు. మంగళగిరిని నెం.1గా నిలిపేందుకు ఆయన ఎంతో కష్టపడుతున్నారు. లోకేష్ లాంటి నాయకుడు మంగళగిరి శాసనసభ్యుడి కావడం మా నియోజకవర్గ ప్రజల అదృష్టం.



### మా బిడ్డలకు ఆస్తి సమకూర్చారు... లోకేష్‌కు రుణపడి ఉంటాం!
**- శొంఠి లక్ష్మీనారాయణ, పోలకంపాడు**

మేం పోలకంపాడులో 13సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాం. లోకేష్ మా తర్వాత తరాలకు ఆస్తి సమకూర్చారు. ఆయనకు ఆజన్మాంతం రుణపడి ఉంటాం. సాధారణంగా రాజకీయ నాయకులు ఎన్నికల అవసరాల కోసం ఏవేవో చెప్పి వెళ్తుంటారు. లోకేష్ ఇచ్చిన హామీ నెరవేర్చి చూపించారు. ఎన్నికలపుడు లోకేష్ పట్టా ఇస్తానని చెబితే మేం అనుమానపడ్డాం. ఓట్లువేసి గెలిపించుకున్నందుకు మాకు గతంలో ఎవరూ చేయనివిధంగా మేలు చేశారు. లోకేష్ మా ఎమ్మెల్యే కావడం ఆనందంగా ఉంది.

### అడగకుండానే లోకేష్ పట్టా ఇచ్చారు!
**-అంతర్వేది ఆరుద్ర, రంగారావు, పోలకంపాడు**

మేము పదేళ్లుగా పోలకంపాడు ప్రభుత్వ భూమిలో నివాసం ఉంటున్నాం. అడగకుండానే లోకేష్ మాకు పట్టాలిచ్చారు, ఆనందంగా ఉంది. గతంలో ఎంతోమంది వచ్చారు కానీ పట్టించుకున్న వారు లేరు. లోకేష్ ఎమ్మెల్యే అయ్యాక నియోజకవర్గం రూపురేఖలు మారిపోతున్నాయి. పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఎన్నికల సమయంలో మేం ఆయనపై చూపిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నారు.



### గతంలో మావైపు చూసిన వాళ్లు లేరు!
**- శంకుల లక్ష్మి, దుర్గాప్రసాద్, సీతానగరం**

మేం 2012నుంచి సీతానగరంలో ఇల్లు నిర్మించుకుని ఉంటున్నాం. గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన వాళ్లు మావైపు కనీసం కన్నెత్తిచూడలేదు. లోకేష్ ఎన్నికల సమయంలో పట్టాలిస్తామని చెప్పారు, అయితే ఇంత త్వరగా ఇస్తారని మేం ఊహించలేదు. రాష్ట్రంలో చంద్రబాబు సీఎం అయ్యాక పెద్దఎత్తున అమరావతిని అభివృద్ధి చేస్తుండగా, మంగళగిరి నియోజకవర్గాన్ని లోకేష్ పరుగులు తీయిస్తున్నారు. శాసనసభ్యుడిగా మేం ఆయన నుంచి కోరుకున్నదానికంటే ఎక్కువగా మంచిపనులు చేస్తున్నారు.





### గతంతో పోలిస్తే ఎంతో మార్పు కన్పిస్తోంది!
**- గంగా వెంకటలక్ష్మి, శ్రీను, వాటాల లక్ష్మి, సురేంద్ర, కొలనుకొండ**

మేం 2008 నుంచి కొలనుకొండలో నివాసం ఉంటున్నాం. మా ఇబ్బందులు గుర్తించి లోకేష్ పట్టాలు ఇచ్చినందుకు ఆనందంగా ఉంది. గతంతో పోలిస్తే లోకేష్ ఎమ్మెల్యే అయ్యాక మంగళగిరి నియోజకవర్గంలో ఎంతో మార్పు కన్పిస్తోంది. మాకు రోడ్లు, సైడ్ కాల్వలు, కుళాయిలు కావాలని అడిగాం. త్వరలో అవికూడా పూర్తిచేస్తానని చెప్పారు. మంగళగిరికి ఏదో చేయాలన్న లోకేష్ తపన అభినందనీయం.

చైతన్యరథం

## మంగళగిరి టిడ్కో కాలనీలో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్

# ప్రారంభించిన మంత్రి లోకేష్



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి పట్టణం టిడ్కో కాలనీలో దివీస్ లేబొరేటరీస్ సంస్థ సహకారంతో ఏర్పాటుచేసిన ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్‌ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదివారం ప్రారంభించారు. ముందుగా టిడ్కో కాలనీకి చేరుకున్న మంత్రి లోకేష్‌కు స్థానిక ప్రజానీకం, కూటమి నేతలు ఘనస్వాగతం పలికారు. మహిళలు హారతి ఇచ్చి మంత్రి లోకేష్‌కు స్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి వెయ్యి లీటర్ల సామర్థ్యం గల ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ప్లాంట్ మొత్తం కలియతిరిగి దివీస్ ప్రతినిధులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వాటర్ క్యాన్‌ను మంచినీటితో నింపి మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ సంస్థ సీఎస్ఆర్ హెడ్ జి.నగేష్, కూటమి నేతలు పాల్గొన్నారు.

**నియోజకవర్గంలో రూ.3 కోటతో 19 ఆర్వో ప్లాంట్లు**

మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా దివీస్ లేబొరేటరీస్ సంస్థ రూ.3 కోట్ల వ్యయంతో వెయ్యి లీటర్ల సామర్థ్యం గల 19 ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసింది. మంగళగిరి పానకాల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం వద్ద 4, మంగళగిరి టిడ్కో కాలనీలో 2, పెనుమాక టిడ్కో గృహ సముదాయం వద్ద 2, నిడమర్రు టిడ్కో గృహసముదాయం వద్ద 1, నవులూరు టిడ్కో గృహ సముదాయం వద్ద 1, ఇప్పటం గ్రామంలో 1, కాజ వద్ద 2, చిర్రావూరు గ్రామంలో 1, చినకాకానిలో 1, ఆత్మకూరు హౌసింగ్ లేఅవుట్‌లో 1, కాటమరాజు కొండూరులో 2, ప్రాతూరు గ్రామంలో 1 మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసింది.














# బాణసంచా పరిశ్రమలో పేలుడుపై సమగ్ర విచారణ

- హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి
- 8 మంది కార్మికులు మృతి చెందడం బాధాకరం
- 2026 వరకు బాణసంచా తయారీ కేంద్రానికి లైసెన్స్
- క్షతగాత్రులు, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- మృతుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం రూ.15 లక్షలు, కేంద్రం రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా
- నర్సీపట్నం, కేజీహెచ్ ఆస్పత్రుల్లో క్షతగాత్రులకు హోంమంత్రి పరామర్శ







అమరావతి (చైతన్యరథం): అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలోని బాణసంచా పరిశ్రమలో పేలుడు ఘటనపై సమగ్ర విచారణ జరుపుతామని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ప్రమాద ఘటనలో ఎనిమిది మంది మృతి చెందడం తీవ్ర విషాదకరమని ఆమె పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించినట్లు సంఘటన స్థలాన్ని పరిశీలించిన అనంతరం హోంమంత్రి అనిత మీడియాకు తెలిపారు. అగ్నిప్రమాదంలో మరణించిన ఒక్కొక్కరికీ రూ.15లక్షలు చొప్పున ఆయా కుటుంబాలకు పరిహారంగా అందించనున్నట్లు హోంమంత్రి అనిత ప్రకటించారు. ఈ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా స్పందించినట్లు హోంమంత్రి వెల్లడించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున కేంద్రం ఎక్స్‌గ్రేషియా ప్రకటించినట్లు తెలిపారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ సాయానికి అదనమన్నారు. కోటవురట్ల మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఈ ప్రమాదం జరిగిందన్నారు. బాణాసంచా తయారు చేస్తున్నప్పుడు మంటలు చెలరేగడంతో పెద్దయెత్తున పేలుడు జరిగినట్లు ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్లు తెలిపారు. అగ్నిప్రమాదం ఘటన గురించి తెలుసుకున్న హోంమంత్రి అనిత హుటాహుటిన అక్కడికి వెళ్లి అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ సహా అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హాతో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అగ్నిప్రమాదంపై స్థానికులు, అధికారులతో హోంమంత్రి స్వయంగా మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు సహాయక చర్యలు చేపట్టారన్నారు. చోడవరం, రావికమతం, నక్కపల్లి అగ్నిమాపక సిబ్బంది తక్షణం వచ్చి ఎగసిపడే మంటలను అదుపులోకి తెచ్చారన్నారు.

అగ్నిప్రమాదంపై సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్ ఫోన్ చేసి ఆరా తీశారని హోంమంత్రి అనిత వెల్లడంచారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరుగుతుందని చెప్పారు. బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గతంలో ఇలాంటి ఘటనలు జరిగితే రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు చొప్పున పరిహారం ఇచ్చేదని.. సీఎం చంద్రబాబు మానవతా దృక్పథంతో ఇచ్చిన ఆదేశాలతో రూ.15 లక్షల పరిహారం ప్రకటిస్తున్నట్లు హోంమంత్రి అనిత తెలిపారు. బాధితుల వైద్య ఖర్చులను పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని హోంమంత్రి హామీ ఇచ్చారు. ఏడుగురు తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతున్నారని హోంమంత్రి తెలిపారు. వీరిలో మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. స్థానికులు, అధికారులు ఘటన జరిగిన వెనువెంటనే సహాయక చర్యల్లో పాల్గొని క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించినట్లు తెలిపారు. నర్సీపట్నం, విశాఖలోని కేజీహెచ్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ తో కలిసి హోంమంత్రి అనిత పరామర్శించారు.

కేజీహెచ్ ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో చికిత్స పొందుతున్న బాధితులను హోంమంత్రి అనిత పరామర్శించారు. దుఖంలో ఉన్న బాధిత కుటుంబ సభ్యులకు ఆమె ధైర్యం చెప్పారు. ఐదుగురు క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించే విషయంలో వైద్యులు ప్రాధాన్యత తీసుకోవాలన్నారు. ప్రమాదంలో గాయపడిన ఒక్కొక్కరినీ పలకరించి వారి ఆరోగ్య పరిస్థితిపై హోంమంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అండగా ఉంటుంది, త్వరలోనే క్షేమంగా బయటకి వస్తారని వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని బాధిత కుటుంబ సభ్యులను హోంమంత్రి ఓదార్చారు. అనకాపల్లి, అచ్యుతాపురం సెజ్ వంటి పారిశ్రామిక ప్రాంతాలున్న నేపథ్యంలో జిల్లాలో త్వరలో బర్న్ ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేస్తామని హోంమంత్రి వెల్లడించారు. విశాఖ పరవాడ జవహర్‌లాల్‌నెహ్రూ ఫార్మాసిటీతో పాటు అచ్యుతాపురం సెజ్‌లోని ఫార్మా సంస్థల్లో చోటుచేసుకుంటున్న వరుస భారీ ప్రమాదాల నేపథ్యంలో అనకాపల్లి జిల్లాలో బర్న్ ఆస్పత్రిని ఏర్పాటు చేస్తామని హోంమంత్రి అనిత వెల్లడించారు. మండే గుణం కలిగిన ఫార్మా, రసాయన కంపెనీల్లో భద్రత ఎంత ముఖ్యమో కార్మికుల క్షేమం కూడా అంతే ముఖ్యమన్నారు.

ఇలాఉంటే తన సొంత నియోజకవర్గమైన పాయకరావుపేటలో భాగమైన కోటవురట్లలో జరిగిన ప్రమాదంపై పీఎం, సీఎం, డిప్యూటీ సీఎం, ఐటీ మంత్రి లోకేష్ వెంటనే స్పందించి ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం పట్ల హోంమంత్రి అనిత ఎక్స్ వేదికగా స్పందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పాలకొల్లు నియోజకవర్గాన్ని.. అభివృద్ధిలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

- సమాంతరంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు
- కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ, మంత్రి నిమ్మల స్పష్టీకరణ
- అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రులు






పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పథకాలు కలిసికట్టుగా అమలు చేస్తున్నామని కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పనిచేసే ప్రభుత్వానికి పనికిమాలిన గత ప్రభుత్వానికి తేడా ఇదేనన్నారు. మంచి పాలన అందించే ప్రజా ప్రభుత్వానిన్ని భవిష్యత్తులోనూ మరో పది, పదిహేనేళ్లు ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం యలమంచిలి మండలం ఉటాడ, యలమంచిలి, తాడిగరువు ప్రాంతాల్లో మన రైతు.. మన రామానాయుడు కార్యక్రమంలో రూ 3. 26 కోట్లతో చేపట్టనున్న పంట కాలవల వెంబడి గ్రావెల్ రహదారులు, జలజీవన్ పథకం ద్వారా మంచినీటి పథకం పనులకు మంత్రులు ఆదివారం శంకుస్థాపన చేశారు. రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా యలమంచిలి వైష్ణవ ఆలయ సెంటర్లో జరిగిన బహిరంగ సభలో మంత్రులు మాట్లాడారు. మంత్రి రామానాయుడు మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయన్నారు. ఈ తొమ్మిది నెలల కాలంలోనే రైతులుకి అవసరమైన పనులకు సంబంధించి పంట కాలువలు, డ్రైన్లు వెంబడి గ్రావెల్ రహదారులు, మట్టి తవ్వకం పనులు పెద్ద ఎత్తున జరుగుతున్నాయన్నారు. ఆదివారం ఒక్క రోజునే రూ.కోటి 78 లక్షలతో పనులు మెదలుపెట్టగా మొత్తమ్మీద రూ.30 కోట్ల 55 లక్షల పనులు జరుగుతున్నాయన్నారు. ప్రధానంగా గోదావరి ఏటిగట్టు పటిష్టం పనులు ఎనిమిది కోట్ల రూపాయలతో జరుగుతున్నాయని చెప్పారు. జలజీవన్ మిషన్ పథకం ద్వారా రెండు కోట్ల 75 లక్షల రూపాయలతో మంచినీటి పనులు ప్రారంభించుకోగా నియోజకవర్గం మొత్తం మీద రోడ్ల పనులకు రూ.70 కోట్లు మంజూరయ్యాన్నారు. గత జగన్ ఐదేళ్ల పాలనలో అటు రైతులకు మేలు జరిగే ఐదు రూపాయలు పని జరగకపోగా వ్యవసాయాన్ని, రైతులను గాలికి వదిలేసారని మంత్రి నిమ్మల విమర్శించారు. గ్రామాల్లో తాగునీటి విషయానికొస్తే కలుషిత నీటిని సరఫరా చేశారనితెలిపారు. నేడు కూటమి ప్రభుత్వం రైతులతోపాటు ప్రజలకు ఇటు అభివృద్ధి అటు సంక్షేమాన్ని అందిస్తోందన్నారు.

కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేసే మంత్రి రామానాయుడు పనితీరును ప్రశంసించారు. పాలకొల్లు నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి రామానాయుడుతో కలిసి జోడు గుర్రాల మాదిరి పని చేస్తూ రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా కృషి చేస్తామన్నారు. నియోజకవర్గానికి పెద్ద ఎత్తున నిధులు ఇవ్వాలని మంత్రి రామానాయుడు ప్రతిపాదనలు ఇచ్చారని, వీటికి సంబంధించి పది రోజుల్లో అనుమతులు ఇప్పిస్తానని చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని, ఇందుకు కేంద్రం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి శ్రీనివాస్ వర్మ తెలిపారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి భవిష్యత్తు ఉండకూడదని, ఆయనతోనే అంతం కావాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేశాడని ఆరోపించారు. అటువంటి నాయకుడు అవసరం లేదని ప్రజలంతా చారిత్రాత్మక తీర్పునిచ్చారన్నారు. సభలో కుటమి నాయకులు మామిడిశెట్టి పెద్దిరాజు, కోడి విజయభాస్కర్, ఉన్నమట్ల ప్రేమ్ కుమార్, ఎర్రంశెట్టి పద్మారావు, ఆరిమిల్లి చిన్ని, బొప్పన హరికిషోర్, కొడవటి వీరబాబు, బర్రె మనీ, తమ్మినేడి సత్య శ్రీనివాస్, వైజాగ్ బుజ్జి, రుద్రరాజు సత్యనారాయణ రాజు, బోనం నాని, పి రాంభద్ర రాజు, పెచ్చెట్టి బాబు, జీవి, బోనం నాని, జక్కంపూడి కుమార్, చిత్తూరు సీతారామాంజనేయులు, పీతల శ్రీనివాస్, కడల్ గోపాలరావు, దాసరి రత్నం రాజు, చిలుకూరి రాజేశ్వరి, దీప్తి అప్పారావు, మేడిశెట్టి కేశవ, తదితరులు పాల్గొన్నారు.

# భూమన నోటి దురుసు తగ్గించుకోవాలి

- దేవుడికే శఠగోపం పెట్టిన చరిత్ర నీది
- టీటీడీ ఛైర్మన్‌గా నీ అవినీతి అందరికీ తెలుసు
- ప్రజల్లో మత విద్వేషాలు రెచ్చగొడితే తీవ్ర చర్యలు
- గోవుల సహజ మృతిని రాజకీయం చేయొద్దు
- మంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరిక



రామచంద్రపురం (చైతన్యరథం): టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి నోటి దురుసుతనం తగ్గించుకోవాలని.. లేకుంటే తాట తీస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. భూమన చౌకబారు రాజకీయాలు చేస్తూ తిరుమల పవిత్రతను దెబ్బతీస్తున్నారని, ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని మంత్రి సుభాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సహజంగా మరణించిన గోవుల మృతిపై చిల్లర రాజకీయాలు చేసి టీటీడీ పవిత్రతను దెబ్బతీయొద్దని హెచ్చరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. టీటీడీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు భూమన చేసిన అక్రమాలు, అవినీతి... భక్తులకు, ప్రజలకు తెలుసునన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోవాలని, లేకుంటే తగిన బుద్ధిచెప్పాల్సి వస్తుందని మంత్రి సుభాష్ స్పష్టం చేశారు. భూమన ఛైర్మన్‌గా పని చేసిన కాలంలో ప్లాస్మా టీవీల కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం, శ్రీవారి డాలర్ల మాయం, కరోనా సమయంలో శ్రీవారి లడ్డూలు దారి మళ్లించడం, కల్తీ నెయ్యితో శ్రీవారి ప్రసాదం పవిత్రత మంట కలిపారంటూ మంత్రి దుయ్యబట్టారు. భూమన పనికిమాలిన రాజకీయాల కోసం దేవుడిని కూడా వాడుకుంటున్నాడని, వీటన్నిటికీ సమాధానం చెప్పే రోజు వస్తుంది, సిద్ధంగా ఉండాలని మంత్రి హెచ్చరించారు. కుట్రపూరితంగా వ్యవహరిస్తూ టీటీడీపై విష ప్రచారం చేస్తున్నారని, వెనుక ఉండి ఇదంతా ఎవరు చేయిస్తున్నారో ప్రజలకు తెలుసు అన్నారు. రాజకీయ లబ్ధి పొందేందుకు కుళ్లు రాజకీయాలు చేయొద్దని, తిరుమల శ్రీవారు చూస్తూ ఊరుకోరని, కాలం ప్రతి ఒక్కరికి తగిన గుణపాఠం చెబుతుందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమలలో ఏడుకొండలు కాదు, ఐదు కొండలు అంటూ గతంలో తప్పుడు ప్రచారం చేశావ్.. ఎక్కడో చనిపోయిన గోవులను తిరుమల గోశాల గోవులుగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు.. ఇది సరికాదని మంత్రి సుభాష్ మండిపడ్డారు. తిరుమల గోశాలలో ఉన్న గోవులను 266 మంది సిబ్బంది జియో టాగింగ్ ద్వారా పర్యవేక్షిస్తూ సంరక్షిస్తున్నారన్నారు. హిందూ ధర్మాన్ని పరిరక్షించాల్సిన చోట చౌకబారు రాజకీయాలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. సమైక్యత, సమానత్వం, అన్ని వర్గాలు, ప్రాంతాల కోసం పనిచేసే కూటమి ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. భక్తులు ఈ వదంతులు నమ్మొద్దని మంత్రి సుభాష్ కోరారు.

# హిందువుల మనోభావాలతో భూమన ఆటలు

- టీటీడీ గోశాలలో ఆవుల మృతిపై తప్పుడు ప్రచారం
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత మండిపాటు



అమరావతి (చైతన్యరథం): కోట్లాది మంది హిందువుల మనోభావాలతో వైసీపీ నాయకుడు భూమన కరుణకర రెడ్డి ఆటలాడుకుంటున్నారని, మత విద్వేషాలు రెచ్చగొట్టేలా కుట్రలు పన్నుతున్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత మండిపడ్డారు. ప్రజల ఛీత్కారానికి గురైనా వైసీపీ నేతలకు బుద్ధి రాలేదని, అధికారం కోసం ఎన్ని అడ్డదారులైనా తొక్కడానికి చేయడానికి వెనుకాడడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. టీటీడీ గోశాలలో వంద గోవులు మరణించాయంటూ తప్పుడు ప్రచారం చేయడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. హిందువుల ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి వెంకన్నపై గతంలో భూమన కరుణాకర్‌రెడ్డి అవాకులు చవాకులు పేలారన్నారు. అదో నల్లరాయి...దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ కోట్లాది మంది హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా చేసిన వ్యాఖ్యలు ఎవరూ మరిచిపోరన్నారు. అటువంటి దిగజారుడు వ్యక్తి... నేడు టీటీడీ గోశాలలో గోవులు మరణించాయంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఎక్కడో మృతిచెందిన పశువుల కళేబరాల ఫొటోలను చూపిస్తూ... తిరుమలలో చనిపోయాయంటూ తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. హిందువుల దైవాన్ని కించపరిచిన భూమన వ్యాఖ్యలను, వైసీపీ నాయకులను ప్రజలెవరూ నమ్మే పరిస్థితిలో లేరన్నారు. తిరుమల తిరుపతిలో అన్యమత ప్రచారానికి వెన్నుదన్నుగా భూమన నిలిచిన విషయం ప్రజలకు తెలుసన్నారు. నాస్తికుడిని అని స్వయంగా ప్రకటించుకున్న కరుణాకర్‌రెడ్డి... టీటీడీ ఛైర్మన్‌గా పనిచేసిన సమయంలో ప్లాస్మా టీవీల కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం, టిక్కెట్లు అమ్ముకోవడం, డాలర్లు అమ్ముకోవడం వంటి దుశ్చర్యలకు పాల్పడ్డారని మంత్రి సవిత ఆరోపించారు. కోవిడ్ సమయంలో స్వామి వారి ప్రసాదాలను దారిమళ్లించి తీవ్ర అపచారాలకు పాల్పడ్డారన్నారు. భూమన కుమార్తెకు క్రైస్తవ మతాచారాలతో పెళ్లిచేసిన మాట వాస్తవం కాదా.. అని ప్రశ్నించారు. తెలుగు ప్రజల ఇష్టదైవంతో రాజకీయాలు చేయడం మానుకోవాలని, లేకుంటే సరైన గుణపాఠం నేర్పుతామని భూమనను మంత్రి సవిత హెచ్చరించారు.

# పేదల విద్య కోసం ఎంత ఖర్చునైనా భరిస్తాం

- మంత్రి డోలా స్పష్టీకరణ
- మంత్రి లోకేష్ సంస్కరణల ఫలితమే ఇంటర్‌లో మెరుగైన ఫలితాలు



కొండపి (చైతన్యరథం): పేదల విద్య కోసం తమ ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. ఆదివారం నాడు ప్రకాశం జిల్లా కొండపి ఎస్సీ బాలుర హాస్టలులో మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ పరిసరాలు, విద్యార్థుల రూమ్‌లు పరిశీలించారు. అనంతరం మంత్రి డోలా మాట్లాడుతూ.. పేదల విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ. 143 కోట్లతో సంక్షేమ వసతి గృహాలకు మరమ్మతులు చేస్తున్నామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం, సౌకర్యాలు కల్పిస్తున్నాం. గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఇంటర్‌లో ఉత్తీర్ణత శాతం పెరిగింది. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా శాఖలో తెచ్చిన సంస్కరణలకు ఇంటర్ ఫలితాలే నిదర్శనం అన్నారు. లోకేష్ చేతిలో రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్ సురక్షితంగా ఉంటుందని మంత్రి డోలా అన్నారు.

# పెట్టుబడుల ప్రతిపాదనలతో రండి

- పెట్టుబడిదారులకు, ఔత్సాహిక సంస్థలకు ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఆహ్వానం
- యూస్ కేసెస్ రూపొందించే వారికి అవకాశాలు
- ఈ నెల 21లోపు ప్రతిపాదనలు పంపాలి
- డ్రోన్ సిటీ కోసం కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 300 ఎకరాలు సిద్ధం
- డ్రోన్ తయారీ, సేవల రంగాల ప్రోత్సాహానికి ఏపీలో అనువైన వాతావరణం

విజయవాడ (చైతన్యరథం): డ్రోన్ పరిశ్రమ రంగంలో దేశానికి ఆంధ్రప్రదేశ్‌ను రాజధానిగా అవతరింపజేసే దిశగా వేగంగా అడుగులు ముందుకు వేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ డ్రోన్ కార్పొరేషన్ తెలిపింది. మన దేశంలో స్వదేశీ పరిజ్ఞానం ద్వారా ప్రపంచంలోనే అత్యుత్తమ డ్రోన్లు తయారు చేసి ప్రపంచ విపణిలో ఒక బలమైన శక్తిగా అవతరించాలన్న లక్ష్యంతో తమ సంస్థ పనిచేస్తోందని పేర్కొంది. ఈ రంగంలో ఉన్న అపార అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ప్రతిపాదనలతో ముందుకు రావాలని ఆ సంస్థ ఒక ప్రకటనలో కోరింది. సీఎం చంద్రబాబు ఆశయాలు, ఆలోచనలకనుగుణంగా ఏపీలో డ్రోన్ రంగం అభివృద్ధి చెందడానికి వీలుగా వ్యూహాత్మక ప్రణాళికలతో ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ముందుకెళుతోంది. ఇటు పాలనారంగంలోనూ, అటు ప్రజలకు కూడా డ్రోన్ సేవలు విస్తృతంగా అందుబాటులో తెచ్చేలా, ప్రభుత్వ శాఖలు, ప్రజలు డ్రోన్ సేవలు విస్తృతంగా ఉపయోగించుకునేలా ఆ సంస్థ పనిచేస్తోంది

**యూస్ కేసెస్ ప్రతిపాదనలతో రండి**

డ్రోన్ల ద్వారా ఎలాంటి ప్రయోజనాలు పొందవచ్చు ఏఏ రంగాల్లో వాటిని ఎంతమేర సమర్థవంతంగా వినియోగించుకోవచ్చు, వాటి ఉపయోగాలకు సంబంధించి డ్రోన్ కార్పొరేషన్ ఇప్పటికే విస్తృతంగా అధ్యయనం చేసింది. డ్రోన్లను వినియోగించుకునే సందర్భాల (యూస్ కేసెస్)ను వీలైనన్ని అభివృద్ధి చేయాలన్నదే డ్రోన్ కార్పొరేషన్ లక్ష్యం. ఇప్పటికే 100 యూస్ కేసెస్ గుర్తించింది. వీటికి అదనంగా మరిన్ని యూస్ కేసెస్‌ను అభివృద్ధి చేసి అందుబాటులోకి తేవాలన్న దిశగా ఏపీ డ్రోన్ కార్పొరేషన్ పనిచేస్తోంది. ఇలా కొత్త యూస్ కేసెస్ అభివృద్ధి చేసే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, డ్రోన్ రంగంలో అనుభవమున్న సంస్థలు, వ్యక్తుల నుంచి డ్రోన్ కార్పొరేషన్ ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ కోసం ప్రతిపాదనలు కోరుతోంది.

**ఓర్వకల్లులో 300 ఎకరాల్లో డ్రోన్ సిటీ**

కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లులో 300 ఎకరాల విస్తీర్ణంలో దేశంలో ఎక్కడా లేని విధంగా డ్రోన్ సిటీని అభివృద్ధి చేస్తున్నారు. దీనికోసం ఇప్పటికే మాస్టర్ ప్లాన్, స్థల సేకరణ పూర్తి చేశారు. ఈ డ్రోన్ సిటీలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తిగా ఉన్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, సంస్థలు ముందుకు రావాలని ఏపీ డ్రోన్ కార్పొరేషన్ విజ్ఞప్తి చేసింది. దీనికోసం ఇప్పటికే ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ (ఈఓఐ)ని విడుదల చేసింది. ఓర్వకల్లులో ఏర్పాటు చేయబోయే డ్రోన్ సిటీని ప్రపంచ అత్యుత్తమ శ్రేణి డ్రోన్ సిటీగా నిర్మించనున్నారు. ఇక్కడే ప్రత్యేకంగా డ్రోన్ తయారీకి ఒక జోన్, డ్రోన్ పరికరాల తయారీకి ఒక జోన్, టెస్టింగ్ జోన్, ఎంటర్ ప్రెన్యూర్స్ కోసం ప్రత్యేకంగా మరో జోన్, ఎగుమతులు, దిగుమతులకు ప్రత్యేక సదుపాయాలు, పేలోడ్, డ్రోన్ల పరీక్షించడానికి ప్రత్యేక ఎయిర్ స్ట్రిప్, ఎగ్జిబిషన్ సెంటర్, ఆడిటోరియం, తదితర అన్ని హంగులు ఒకే చోట ఉండేలా ఈ డ్రోన్ సిటీని అభివృద్ధి చేస్తున్నారు. డ్రోన్ తయారీ, సేవల రంగాలకు సంబంధించి పెట్టుబడులు పెట్టడానికి దేశంలోనే ఇది అత్యంత అనువైన ప్రాంతమని, ఇక్కడ పెట్టుబడులు పెట్టడానికి సంస్థలు ముందుకు రావాలని ప్రభుత్వం కోరుతోంది. పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చే వారికి పలు ప్రోత్సాహకాలు కూడా అందిస్తున్నట్లు వెల్లడించింది.

**ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్**

డ్రోన్ రంగంలో పెట్టుబడిదారులు, వ్యాపారులు, ప్రజలకు అనుసంధానంగా వ్యవహరించేలా ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ప్రత్యేకంగా ఏపీ డ్రోన్ మార్ట్ అనే పోర్టల్‌ను రూపొందిస్తోంది. ఇందులో డ్రోన్ల ద్వారా వివిధ సేవలందించే సంస్థల జాబితాను ఎంపానల్‌మెంట్ చేసి ఆ సంస్థల జాబితాను, వాటి వివరాలు, వాటినెలా సంప్రదించాలి తదితర వివరాలన్నీ అందులో పొందుపరుస్తారు. ప్రజలు, వ్యాపార సంస్థలు, ఇతర సంస్థలు ఏవైనా సరే డ్రోన్ల ద్వారా తాము ఎలాంటి సేవలు పొందదలచుకున్నారో ఈ పోర్టల్‌కు వెళితే అందులో వారు కోరుకున్న సేవలందించే డ్రోన్ సంస్థల గురించి తెలుసుకునే వీలుంటుంది. ఆ సంస్థలను సంప్రదించి అవి డ్రోన్ల ద్వారా అందించే సేవలు పొందే వీలు కలుగుతుంది. ఈ వెబ్ పోర్టల్ జాబితాలో పొందుపరచడానికి డ్రోన్ కార్పొరేషన్ తో ఎంపానల్‌మెంట్ అవ్వాలని ఆసక్తి కనబరచే సంస్థల నుంచి డ్రోన్ కార్పొరేషన్ బిడ్లు ఆహ్వానిస్తోంది.

**21వ తేదీలోపు ప్రతిపాదనలు పంపాలి**

ఓర్వకల్లులో డ్రోన్ సిటీలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూసే సంస్థలు, యూస్ కేసెస్ అభివృద్ధికి సంబంధించిన ఔత్సాహికులు, ఔత్సాహిక సంస్థలు ఎంపానల్‌మెంట్ కోసం తమ ప్రతిపాదనలను ఈ నెల 21వ తేదీలోపు ఏపీ డ్రోన్ కార్పొరేషన్‌కు ఆన్‌లైన్ ద్వారా అందజేయాలని ఆ సంస్థ కోరింది. వివరాల కోసం, ప్రతిపాదనలు సమర్పించడం కోసం ఙఙఙ.ఖజూంటశ్రీ.ఱఅ/అశీఱటఱఎఫ్ఱశీఅం.జూష్త్రజూ వెబ్‌సైట్‌ను లేదా వాట్సాప్ నెంబరు 79955 11440 ద్వారా సంప్రదించాలని తెలిపింది.

**ప్రభుత్వ శాఖలన్నిటిలోనూ డ్రోన్ సేవలు**

రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖల్లోనూ డ్రోన్ల సేవలు వినియోగించుకునే దిశగా డ్రోన్ కార్పొరేషన్ పనిచేస్తోంది. ఎక్కడ వీలుంటే అక్కడ డ్రోన్లు ఉపయోగించుకుని ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా ఆయా శాఖలతో డ్రోన్ కార్పొరేషన్ సమన్వయం చేసుకుని డ్రోన్ల పరంగా సాంకేతిక సహకారం అందిస్తుంది. గనులశాఖ, పురపాలకశాఖ,రెవెన్యూ, అటవీశాఖ, ఆర్ అండ్ బీ శాఖ, పంచాయతీరాజ్, పర్యావరణం, నీటిపారుదల శాఖ, వ్యవసాయ శాఖ, హోం శాఖ, దేవాదాయ శాఖ, తదితర అనేక శాఖల్లో డ్రోన్ సేవలు విరివిగా వినియోగించుకునే దిశగా ఇప్పటికే కసరత్తులు మొదలుపెట్టామని ఏపీ డ్రోన్ కార్పొరేషన్ వర్గాలు వెల్లడించాయి.

# గోమరణాలపై తప్పుడు ప్రచారం

## టీటీడీ పర్యవేక్షణపై అబద్ధాలు, జియో ట్యాగింగ్, మరణాలపై దుష్ప్రచారం, బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన

బొబ్బిలి, (చైతన్యరథం): ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీ పై భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేసి మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అదో నల్లరాయిని దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ గతంలో వేంకటేశ్వర స్వామిపై అనేక విమ ర్శలు చేసిన భూమన కరుణాకరరెడ్డి మరోసారి దుష్ప్రచారానికి తెరలేపారని ఎమ్మెల్యే బేబినాయన దుయ్యబట్టారు.కోటిమంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారని గోశాలలో 100 ఆవులు చనిపోయాయంటూ మీడియా సమావేశంలో కరుణాకరరెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవాలని అన్నారు..గోశాలలోని ఆవులు వృద్ధాప్యం, డెలివరీ సమయంలో, వ్యాధులతో నెలకు సగటున 10 ఆవులు వరకు మృత్యువాత పడతాయని తెలిపారు .ఇవి గత అయిదేళ్లలో గణాంకాలు చూస్తే స్పష్టమవుతుందని పేర్కొన్నారు. గోసంరక్షణశాలపై టీటీడీ ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు గోవుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలపై క్రమం తప్పకుండా సమీక్షలు జరుగుతాయని చెప్పారు. టీటీడీ గోశాలలో 260 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తూ గోవుల సంరక్షణను సక్రమంగా చూసుకుంటుంటే, టీటీడీ పట్టించుకోవడంలేదని తప్పుడు ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు.గోశాలలోని 1,668 ఆవులకు జియో ట్యాగ్ చేసి ప్రతిరోజూ పర్యవేక్షించడం జరుగుతుందని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు. ఆవులకు జియో



ట్యాగింగ్ తీసేశారని విష ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు.గోశాలలను సందర్శించిన భక్తులు సైతం సంతృప్తి వ్యక్తం చేస్తుంటే ఇక్కడ పరిశుభ్రత లేదంటూ తప్పుడు ప్రచారం చేయడం ఇప్పటికైనా మానుకోవాలని ఎమ్మెల్యే బేబి నాయన హెచ్చరించారు. చనిపోయిన ఆవులకు పోస్టుమార్టం చేయడం లేదంటూ అర్ధరహిత విమర్శలు చేస్తున్నారని,సహజ మరణం పొందిన ఆవులకు పోస్టుమార్టం చేయడం ఏ ప్రభుత్వ హయాంలో జరగలేదో తెలుసుకోవాలని అన్నారు.ఏదైనా ప్రమాదంతో గానీ, అనుమానాస్పదంతో జరిగితే తప్పనిసరిగా పోస్టుమార్టం చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే బేబినాయన చెప్పారు.జనన మరణాల రిజిస్టరును గోసంరక్షణ శాలలో ప్రతిరోజూ క్రమం తప్పకుండా నమోదు చేస్తున్న, విషయం తెలిసికూడా దురుద్దేశపూర్వకంగా రిజిస్టరులో నమోదు చేయడం లేదంటూ వ్యవస్థపై తప్పుడు ప్రచారం మానుకుంటే మంచిదని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు. తాను నాస్తికుడినని స్వయంగా కరుణాకరరెడ్డి ప్రకటించుకున్న విషయం వాస్తవం కాదా..? వెంకటేశ్వరస్వామిదేముంది, ఒక నల్ల రాయి అని, దానిని పెకిలించేస్తానంటూ గతంలో మాట్లాడలేదా అన్నారు.? కోవిడ్ సమయంలో స్వామివారి ప్రసాదాలను కూడా దారిమళ్లించి అపచారాలకు పాల్పడిన చరిత్ర కరుణాకరరెడ్డి కాదా అని ప్రశ్నించారు. కరుణాకరరెడ్డి అవినీతి, అక్రమాలతో టీటీడీ ఖజానాను దారిమళ్లించి కమిషన్ లు కొట్టేశారని తెలిపారు. తిరుపతి కొండపై అన్యమత ప్రచారాన్ని ప్రోత్సహించి, ఏడు కొండలను ఐదు కొండలుగా మార్చేందుకు కుట్రలు చేసిందని అన్నారు, టీటీడీని కూడా ప్రైవేటు లిమిటెడ్ గా మార్చే చర్యలకు పాల్పడింది భూమన కరుణాకరరెడ్డి కాదా ప్రశ్నించారు. మత విద్వేషాలు రెచ్చగొడుతున్నందుకు, టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు చేస్తున్న కరుణాకరరెడ్డి పై చట్టపరమైన చర్య తీసుకోవాలని ఎమ్మెల్యే బేబినాయన కోరారు.

# టీటీడీ గోశాలపై వైసీపీ విషప్రచారం

## విజయనగరం ఎంపీ ఖండన

విజయనగరం, (చైతన్యరథం): విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ గారు మాట్లాడుతూ తిరుపతి దేవస్థానంలో గోశాలలో గోవులు చనిపోయాయని చేసిన విష ప్రచారం చాలా బాధాకరమని దీన్ని ఎంపీ మీడియా ముఖంగా తీవ్రంగా ఖండించారు. ఇదే విధంగా పాస్టర్ ప్రవీణ్ మృతిని రాజకీయం చేయాలని చూసి విద్వేషాలు రెచ్చగొట్టార అతని స్వీయ తప్పిదం వల్ల జరిగిన ప్రమాదన్ని ప్రభుత్వంనకు అంటగట్టే ప్రయత్నం చేశారన్నారు. రాష్ట్ర ప్రజలు వైస్సార్సీపీ విష ప్రచారలని నమ్మే పరిస్థితిలో లేరని తెలియజేసిన విజయనగరం పార్లమెంట్ సభ్యుడు, ఐటీ, కమ్యూనికేషన్ పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు.



# వైభవంగా రంగనాయకుడి బ్రహ్మోత్సవాలు

## భారీగా ఏర్పాట్లు హాజరైన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

మార్కాపురం, (చైతన్యరథం): ప్రకాశం జిల్లా, రాచర్ల మండలం జెపి.చెరువు గ్రామ సమీపంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈనెల 14వ తేదీ వరకు ఈ బ్రహ్మోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆదేశాలతో ఇప్పటికే అధికారులు ఏర్పాట్లు చేశారు. శనివారం ఆలయంలో అంకురార్పణ కార్యక్రమం వేద మంత్రాల మధ్య అర్చకులు ప్రారంభించారు. ఉదయం 5 గంటల



నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు ఆలయం వద్దకు వస్తుండడంతో అధికారులు ప్రత్యేకంగా ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి దంపతులకు ఆలయ ఈవో, అధికారులు మేళా తాళాలతో ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి భక్తులకు అందుతున్న సదుపాయాలను ఏర్పాట్లను పర్యవేక్షించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆదివారం శ్రీ నెమలిగుండ రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవం ఉన్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాచర్ల మండలం తెలుగుదేశం నాయకులు ఆలయ కమిటీ సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా రఘురాముని రథోత్సవం

## భక్తజన సందోహం మధ్య దర్శనమిచ్చిన శ్రీరామచంద్రుడు పాల్గొన్న నుడా చైర్మన్ కోటంరెడ్డి

నెల్లూరు, (చైతన్యరథం): బాలాజీ నగర్ లోని సీతారాముని రథోత్సవం కన్నుల పండుగ సాగింది. రామాలయం నుంచి నగర వీధుల్లో స్వామివారిని ఊరేగించారు. భారీ భక్తజన సందోహం మధ్య సాయి దర్బార్ భక్తుల కోలాటాల మధ్య, మిరిమిట్లు గొలిపే బాణసంచా ధ్వనులతో, మంగళ వాయిద్యాలతో బాలాజీ నగర్ ఏసీ నగర్ ప్రజలకు శ్రీరామచంద్రుడు సీతమ్మ తో కలిసి దర్శనమిచ్చారు. మేళ తాళాలు మంగళ వాయిద్యాలు.. విభిన్నమైన డ్రమ్స్ అందరినీ అలరించాయి. కోటంరెడ్డి దంపతులు భక్తులతో కలిసి కోలాటమాడారు. అనంతరం కోటంరెడ్డి.. నృత్యం చేసి భక్తులను ఉత్సాహపరిచారు. సీతారాముని రథోత్సవంలో ప్రతి ఏటా తనను ఆహ్వానిస్తున్న ఆలయ కమిటీ నిర్వాహకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. నందమూరి బాలకృష్ణ పేరు మీద రెండు లక్షల విలువైన వెండిని స్వామివారికి అందించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఏడాది కంటే వచ్చే ఏడాది ఇంతకుమించి రథోత్సవం నిర్వహిస్తామని.. శ్రీరామచంద్రుని ఆశీస్సులు ఉంటే అనుకున్నవి వాటంతట అవే జరుగుతాయని కోటంరెడ్డి అన్నారు. బాలాజీ నగర్, ఏసీ నగర్ అంటే తనకు ప్రత్యేకమైన అభిమానమని.. ఈ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నట్లు వెల్లడించారు. నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసే శక్తిసామర్థ్యాలను శ్రీరామచంద్రుడు తనకు ప్రసాదించాలని ఆకాంక్షించారు. మంత్రి నారాయణ సహకారం మరువలేనిది అన్నారు. తనకు నుడా చైర్మన్ పదవి రావడానికి సహకరించిన సీఎం చంద్రబాబు నందమూరి బాలకృష్ణ, ఇతర మంత్రులు ప్రజాప్రతినిధులకి స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్ తో పాటు ఆలయ కమిటీ సభ్యులు మస్తానయ్య, ఏస్ వి రత్నం, అమరా మోహన్ రావు, ఏం పీ ఆంజనేయులు స్థానిక టిడిపి నేతలు భారీగా భక్తులు హాజరయ్యారు





చైతన్యరథం

# హిందువుల మనో భావాలు దెబ్బ తీయొద్దు

## మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు

మండపేట, (చైతన్యరథం): తిరుమల తిరుపతి దేవస్థానం లో గోవులపై కరుణాకరరెడ్డి చేసిన వ్యాఖ్యలను మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఖండించారు. మండపేట టిడిపి కార్యాలయంలో ఆదివారం స్థానిక మీడియా తో ఆయన మాట్లాడుతూ 2016 లో తాను కమిటీ సభ్యునిగా వుండగా తిరుమల గోశాల పరిశీలనకు వెళ్ళమన్నారు. అప్పటి గోశాల డైరెక్టర్ గా హరినాథ్ రెడ్డి వుండేవారన్నారు. ఆనాటి గోశాల దీనస్థితి చూసి తాము చలించి పోయామన్నారు. కనీసం ఆహారం, నీరు అందక వుండేవన్నారు. ఆనాటి దుస్థితి పై చంద్రబాబు



స్పందించి మంచి ఏర్పాట్లు చేశారన్నారు. అప్పటి అధికారి హరినాథ్ రెడ్డి సస్పెండ్ అవ్వటంతో ఇప్పుడు ఈ కుట్ర చేశారన్నారు. టిటిడి మాజీ ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి మత దురహంకారంతో ఈ కుట్ర కు సూత్రధారి గా మారి దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇలాంటి వాటిని నమ్మవద్దని, అవాస్తవాలు పై నమ్మకాన్ని కలిగి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. గో సేవ అంటేనే గోదేవి సేవ అని ఈ పవిత్రమైన సేవను కూడా రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం దారుణమన్నారు. దీనిని ప్రజలంతా తిరస్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రీవారి ఆశీస్సులతో, హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా టిటిడి చేపడుతున్న గోరక్షణ, గో పోషణ కార్యక్రమాలపై భక్తులు విశ్వాసం మరింత బలపడాలని పేర్కొన్నారు. దుర్మార్గంగా వ్యవహరిస్తూ ఇతర ప్రాంతాలలో చనిపోయిన గోవుల ఫోటోలను కూడా టీటీడీకి చెందిన ఎస్వీ గోశాలకు సంబంధించిన ఫోటోలుగా చిత్రీకరించి ప్రజలను మోసం చేసేందుకు కుట్ర చేస్తున్నారని విమర్శించారు. ఇది మరింత దారుణమని పేర్కొన్నారు. ఇలాంటి వదంతులను ప్రజలు గుర్తించి, అవాస్తవాలను తెలుసుకోవాలన్నారు. ఈ సమావేశం లో టిడిపి నాయకులు రెడ్డి ప్రసాద్ పాల్గొన్నారు.



రామచంద్రపురం నియోజకవర్గం పాతకోట గ్రామానికి చెందిన చిన్నారి గరగ తేజస్విని భీమ వర్షిని కి తల్లితండ్రులు లేని కారణంగా మంత్రి సుభాష్ ఆ పాపను చూసి మానవతా దృక్పథంతో వాళ్ల నాన్నమ్మకి 20000-/ వేల రూపాయలు చెక్కు రూపంలో అందజేశారు.

# ఓర్వలేకే మంత్రి మండిపల్లిపై ఆరోపణలు

## విరుచుకుపడ్డ రాయచోటి టీడీపీ నేతలు

రాయచోటి, (చైతన్యరథం): మంత్రి మండిపల్లిపై మంత్రి కుటుంబ సభ్యులపై వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి చేసిన ఆరోపణలను పట్టణంలోని టిడిపి క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామాపురం, రాయచోటి మండల టీడీపీ నేతల ఖండించారు. మండిపల్లి కుటుంబం పది మందినీ ఆదరించి సహాయం చేసే కుటుంబమే దొంగతనాలను ప్రోత్సహించే కుటుంబ కాదన్నారు.గతంలో తెర వెనుక నుండి ఇసుక,మట్టి మాఫియా నడిపించిన నాయకులెవ్వరనేది నియోజకవర్గంతా కోడై కూసిందన్నారు. ఎవ్వరో చేసిన తప్పులకు మా మంత్రి,మంత్రి గారి కుటుంవాన్ని ఆరోపణలు చేయడం సరికాదనీ,మద్దరేవుల గ్రామంలో నీ పై ఎస్సీ కేసు బనాయిస్తే ఆ పార్టీతో నువ్వు లాలూచీ పడలేదని ఆరోపించారు.గతంలో ఉన్నటువంటి ఎమ్మెల్యే తో కలిసి జాతీయ రహదారి పనుల్లో దిలీప్ కన్స్ట్రక్షన్ నుండి ఎంత ముడుపులు తీసుకున్నారో మాకు తెలియదా...బయట పెట్టమంటారా అని విమర్శించారు.ఒక పక్క సంక్షేమం,అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్న అక్కుతో మంత్రి గారి పై లేని పోనీ ఆరోపణలు చేస్తే నిజమైన టీడీపీ కార్యకర్తగా సహించబోయే ప్రసక్తే లేదని మండిపడ్డారు రాజంపేట పార్లమెంటరీ అధికారి ప్రతినిధి బాలిశెట్టి చంద్ర మౌళి ఏగత ఎన్నికలలో మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి, గడికోట శ్రీకాంత్ రెడ్డిలు కలసి ఒకే పార్టీ లో పని చేసినప్పటికీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి ప్రజలు ఓట్లు వేసి ప్రజాస్వామ్యాన్ని గెలిపించారన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నియోజవర్గంలో చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే అక్కసుతోనే మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతున్నారు..ఆ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరన్నారు. నీ స్వార్థ రాజకీయాల కోసం నికార్సైన టిడిపి కార్యకర్తలను ఇరుకున పెట్టలేదా, మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి అనవసరమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని టిడిపి నేత అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి హితవు పలికారు. అనునిత్యం ప్రజాశ్రేయస్సు, సంక్షేమం కోసం అహర్నిశలు కష్ట పడే మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డి కి నిరాధారమైన ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు. మహిళలను కేవలం పార్టీ కార్యక్రమాలకు వాడుకొని వదిలేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే కి దక్కుతుందన్నారు.పార్టీ కోసం కష్టపడిన వారిని పక్కన పెట్టీ వేరే పార్టీ వాళ్ళతో మీరు లాలూచీ పడినటువంటి వ్యక్తి మా మంత్రిని. విమర్శించే హక్కులేదని టీడీపీ మహిళా నేత సుజాత ధ్వజమెత్తారు. మండిపల్లి కుటుంబం ఎటువంటి కుటుంబమో నీకు తెలియదా రమేష్ రెడ్డి.పథకం ప్రకారమే మంత్రి గారి పై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. రాయచోటి నియోజకవర్గాన్ని ఇద్దరు మాజీ ఎమ్మెల్యే ఏమి అభివృద్ధి చేశారు.కేవలం స్కూల్ బిల్డింగ్ లకు,కార్యాలయాలకు రంగులు కొట్టడమేనా మీరు చేసిన అభివృద్ధి,కమిషన్ల కోసం అవసరం లేని చోట్ల డ్రైనేజీ పనులు చేసి విమర్శలు పాలయ్యారు అయిన మీకు సిగ్గు రాలేదు.పార్టీ వచ్చిన పది నెలల్లోనే మా మంత్రి ఆధ్వర్యంలో రాయచోటి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని గుర్తించకపోవడం మీ మూర?త్వమే అని అన్నారు.రామ,లక్ష్మణులు గా పిలువబడుతూ నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను కూడా పరిష్కరిస్తూ నిరంతరం ప్రజాసేవ చేస్తున్న కుటుంబం పై నోరు పారేసుకోవడం మంచి సంస్కృతి కాదని జాఫర్ అలీ ఖాన్ అన్నారు. ఇద్దరు మాజీ ఎమ్మెల్యే లు రామాపురం మండలం అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.ఇద్దరు మాజీల ఎమ్మెల్యే లు మీ సొంతమండలాల్లో ఎటువంటి అభివృద్ధి చేశారని నిలదీశారు. మంత్రి ఆధ్వర్యంలో ఈ పది నెలలు కాలంలో ఆ రెండు మండలాల్లో ఎటువంటి అభివృద్ధి జరిగిందనే దానికి చర్చకు మీరు సిద్ధమా..మేము సిద్ధంగా ఉన్నామన్నారు.15 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న తన సొంత గ్రామం అయినటువంటి సుద్దమళ్ళ ఓబులురెడ్డి గారిపల్లికి రెండు కిలోమీటర్లు పైపులైన్ వేసి అక్కడ నివాస ప్రజలకు దాహార్తిని తీర్చిన నీటి ప్రదాత మంత్రి మండిపల్లి రాంప్రసాద్ వంటి వ్యక్తినా నువ్వు విమర్శలు చేసేది అని ప్రశ్నించారు. గడిచిన 20 ఏళ్లుగా అబ్బవరం గ్రామాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని, అబ్బవరం గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపించిన మా మంత్రి గురించా మీరు మాట్లాడేదన్నారు.జగనన్న కాలనీకి కోటి 20 లక్షల నిధులతో సిసి రోడ్లు, ఇందుకూరు పల్లెకి 50 లక్షలు సీసీ రోడ్డు , తాగునీటికి 20 లక్షలు మంజూరు చేసిన ఘనత మా మంత్రి కే దక్కుతుందని ఆగ్రో వెంకట్రావు సుబ్బయ్య నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నూరేళ్ల రంగారెడ్డి మేఘనాథ్ రెడ్డి సంజీవరెడ్డి జయరాం రెడ్డి శివారెడ్డి లు పాల్గొన్నారు.



# టీటీడీ గోమరణాలపై వైసీపీ మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర

## కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఫైర్

కాకినాడ, (చైతన్యరథం): ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది ప్రజలు మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై వైసిపి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ గోమరణాలపై తప్పుడు ప్రచారాలు చేస్తూ మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు విమర్శించారు.కొండబాబు మాట్లాడుతూ టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తిరుపతి దేవస్థానం పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, గోశాలలో ఆవులను చంపేస్తున్నారనీ తప్పుడు ప్రచారం చేస్తూ హిందూ మనోభావాలు దెబ్బతినేలా కుట్రలు పన్నుతున్నారని, గోసాలలో ఆవులు చనిపోయాయంటూ కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవమని, వృద్ధాప్యం మరియు ఇతర వ్యాధులతో కొన్ని ఆవులు మృత్యువాత పడడం జరిగితే, వాటిని కూడా వైసీపీ పార్టీ నాయకులు రాజకీయం చేస్తున్నారని, గో సంరక్షణ గోసాలపై టీటీడీ దేవస్థానం ప్రత్యేక దృష్టి సారించి గోవుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం




జరుగుతుందని, గోసాలను సందర్శించిన భక్తుల సైతం సంతృప్తి వ్యక్తం చేస్తుంటే పరిశుభ్రత లేదంటూ భూమన కరుణాకర్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని, గత వైసిపి ప్రభుత్వ హయాంలో తిరుపతి లడ్డు ప్రసాదా న్ని కూడా కల్తీ చేసి భక్తులు మనోభావాలు దెబ్బతీసారని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత తిరుమల లడ్డు ప్రసాదం నాణ్యత పెంచడం జరిగిందని, అవినీతి అక్రమాలతో టీటీడీ ఖజానాని దారి మల్లించి, ప్లాస్మా టీవీలు కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం, డాలర్ల మాయం వంటి దుశ్చర్యలకు పాల్పడిన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలు చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉన్నాయిని, మత విద్వేషాలు రెచ్చగొట్టి టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు చేస్తున్న భూమన కరుణాకర్ రెడ్డిపై తగు చర్యలు తీసుకోవాలని కొండబాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తలాటం నాని, పసుపులేటి వెంకటేశ్వరరావు, చెన్నంశెట్టి గోవిందరాజులు, జొన్నాడ వెంకటరమణ, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆచరణకు అన్యమతం.. అపవాదులకు కలియుగ వైకుంఠం

### వైసీపీ ధోరణిపై మాజీమంత్రి ప్రత్తిపాటి ధ్వజం, తాడేపల్లి ఆదేశాలతోనే నాస్తికుడు భూమన స్వైరవిహారం, ఉన్నపళంగా టీటీడీ గోవులపై ఉప్పొంగిన ప్రేమ

చిలకలూరిపేట, (చైతన్యరథం): పవిత్రమైన టీటీడీని తమస్వార్థ రాజకీయాలకు బలిచేసి, ప్రశాంతమైన రాష్ట్రంలో విధ్వంసరచన చేయాలన్నదే జగన్ .. వైసీపీనేతల పన్నాగమని మాజీమంత్రి పత్తిపాటి పుల్లారావు విరుచుకుపడ్డారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎక్కడో చనిపోయిన గోవుల ఫోటోలతో టీటీడీని, హిందూధర్మాన్ని అన్యమతస్తుడైన భూమన కరుణాకర్ రెడ్డి బదనాం చేస్తున్నాడన్నారు. తాడేపల్లి ఆదేశాలతోనే నాస్తికుడైన భూమనలో ఉన్నపళంగా టీటీడీప్రతిష్టపై, గోవులపై వాత్సల్యం, ప్రేమ ఉప్పొంగాయన్నారు. నిన్నటివరకు తమస్వార్థ రాజకీయాల కోసం శవాల్ని వెతుకున్న వైసీపీ నేతలు, తాజాగా హిందూధర్మంపై విషం కక్కేందుకు, రాష్ట్రంలో విద్వేషాలు రేపేందుకు గోమరణాల్ని రాజకీయం చేస్తున్నారని ప్రత్తిపాటి ధ్వజమెత్తారు." పరమ పవిత్రమైన తిరుమల లడ్డూని మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు ఓట్లకోసం పంచిపెట్టినప్పుడు భూమనకు టీటీడీ ప్రతిష్ట గుర్తురాలేదా? కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని ఉద్దేశించి... వేంకటేశ్వరుడు కేవలం నల్లరాయి.. దాన్ని పెకిలించివేస్తే మాత్రం తప్పేమిటని తూలనాడిన భూమన, నేడు జరగని దాన్ని జరిగినట్టుగా ప్రచారం చేస్తూ గోమరణాలతో లబ్ధి పొందే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు కాదా? అని దుయ్యబట్టారు. జగన్ పాలనలో రథాలు తగలబడ్డా, విగ్రహాలు నరికివేయబడ్డా, ఆలయాలు కూల్చబడ్డా ఆఖరికి సాదాసీదా గుడులు మొదలు, ప్రసిద్ధ క్షేత్రాల్లో నిధులు సొంతపార్టీవారే స్వాహా చేసినా తెరవని నోళ్లు నేడు మత విద్వేషాలకోసం ఆవురావురంటూ



తెరుచుకోవడం స్వార్థ, విద్వేష రాజకీయ రగడం కోసం కాదా? భూమన, ఆయన కుటుంబం ఆచరించేది, విశ్వసించేది ఇతర మతం.. మరి ఆపనిందలు, అసత్యప్రచారం టీటీడీపై, హిందూధర్మంపై ఎందుకు భూమనా? తన కుమార్తె నీహారెడ్డి పెళ్లిని ఇతర మత పద్ధతిలో భూమన జరిపించింది వాస్తవం కాదా? తన అవినీతి, అక్రమార్జన కోసం ఛైర్మన్ గా ఉన్నప్పుడు టీటీడీ సొమ్మును భూమన దారిమళ్లించలేదా? తాను ఛైర్మన్ గా ఉన్నప్పుడు తిరుమల కొండపై అన్యమత ప్రచారాన్ని ప్రోత్సహించలేదా? ఏడు కొండలను, 5 కొండలుగా మార్చే కుట్రలకు తెరలేపింది భూమన కాదా? తాను చేసిన తప్పుల్ని, అపచారాల్ని కప్పిపుచ్చుకోవడానికి, తనమనిషి హరినాథ్ రెడ్డిపై ఉన్న అభిమానంతోనే భూమన పనిగట్టుకొని మరీ తిరుమలపై, గోశాలపై విషం చిమ్ముతున్నాడనేది కాదనలేని సత్యం. టీటీడీ గోశాలకు నిత్యం వచ్చే వేలాది భక్తులకు కనిపించని గోమరణాలు భూమనకే కనిపించడం జగన్మాయ కాదా? టీటీడీ గోశాలలో 100 ఆవులు చనిపోయాయనే భూమన, వైసీపీనేతల ప్రచారమంతా అసత్యం...అభూతకల్పనే. ఎక్కడో మరణించిన గోవుల ఫోటోలు టీటీడీ గోశాలవని నమ్మించేందుకు భూమన చేస్తున్న ప్రయత్నాలు చిన్నపిల్లల కుప్పిగంతుల్ని తలపిస్తున్నాయి. నిన్నటివరకు శవాలతో రాజకీయం చేసిన వైసీపీనేతలు... ఇప్పుడు పవిత్రమైన గోవుని వాడుకుంటున్నారు. పవిత్రమైన టీటీడీని తమస్వార్థ రాజకీయాలకు బలిచేసి, ప్రశాంతమైన రాష్ట్రంలో విధ్వంసరచన చేయాలన్నదే జగన్ .. వైసీపీనేతల పన్నాగం." అని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కోటవురట్లలో అగ్ని ప్రమాదం : పరామర్శించిన హోం మంత్రి, ఎంపీ, కలెక్టర్

పాయకరావుపేట నియోజకవర్గం కోటవురట్లలోని బాణాసంచా కేంద్రంలో జరిగిన భారీ అగ్నిప్రమాదంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితుల ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్న సీఎం క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. అగ్నిప్రమాదంలో మరణించిన ఒక్కొక్కరికి రూ.15 లక్షలు పరిహారం ప్రకటించారు. ఘటనా స్థలానికి వెళ్లిన హోంమంత్రి, కలెక్టర్, ఎస్పీ పరిశీలించి క్షతగాత్రుల కుటుంబాలకు ధైర్యం చెప్పారు.





## కూటమితోనే తిరుమల పవిత్రత పదిలం

**గత ప్రభుత్వంలో అన్నీ అపచారాలే..**
**గోసంరక్షణపై భూమన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం**
**గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**



గుంటూరు, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ పవిత్రతను కాపాడేందుకు, ధార్మిక రక్షణ కోసం సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టీటీడీ ఛైర్మన్‌గా బీఆర్ నాయుడు బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నిబద్ధతతో పని చేస్తున్నారని చెప్పారు. కలియుగ దేవుడైన శ్రీ వేంకటేశ్వర స్వామిని ఉద్దేశించి నల్లరాయిగా పోల్చిన భూమన కరుణాకర్ రెడ్డి.. ప్రస్తుతం తిరుమల పవిత్రత గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కోవిడ్ సమయంలో స్వామి వారి ప్రసాదాలను సైతం దారి మళ్లించిన విషయం మరిచిపోయారా అని ప్రశ్నించారు. గోవుల సంరక్షణ విషయంలో కూటమి ప్రభుత్వంపై భూమన చేస్తోన్న ఆరోపణలన్నీ అసత్య ప్రచారాలని కొట్టిపారేశారు. తిరుమల కొండపై అన్యమత ప్రచారాన్ని ప్రోత్సహించింది గత ప్రభుత్వం కాదా అని నిలదీశారు.

## వైసీపీ వికృత చేష్టలకు చరమగీతం పాడాల్సిందే

**టీటీడీపై అపవాదులకు మూల్యం చెల్లించుకోక తప్పదు, పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ధ్వజం**

పెనమలూరు, (చైతన్యరథం): తిరుమల తిరుపతి దేవస్థానంలోని గోశాలలో గోవుల సంరక్షణ విషయంలో కూటమి ప్రభుత్వం విఫలమయింది అని వైసిపి నేతలు చేసిన విమర్శలు కి కూటమి ప్రభుత్వం స్పందించింది. ఈ సందర్భంగా పెనమలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ హిందువులు పవిత్రంగా భావించే తిరుమల తిరుపతి శ్రీవారి ప్రసాదంలో వైసిపి ప్రభుత్వ హయాంలో జంతు కొవ్వును కలిపి హిందువుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశారన్నారు. తమ తప్పుని కప్పిపుచ్చుకోవడానికి ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనపై బురద చల్లడానికి ప్రయత్నిస్తోందన్నారు. దానిలో భాగంగానే తిరుమల తిరుపతి దేవస్థానంలోని గోశాలలోని గోవులు సరైన పరిరక్షణ లేక చనిపోతున్నాయని అర్థం లేని వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ఇది ముమ్మాటికీ అసత్య ప్రచారమన్నారు. టీటీడీ గోశాలలు పరిశుభ్రంగా ఉంచేందుకు శానిటైజేషన్, సకాలంలో గోవుల ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు జరుగుతాయన్నారు. ప్రతి విడతలోనూ వృద్ధగోవులు వయోధర్మాన్ని అనుసరించి చనిపోతూ ఉంటాయన్నారు. ఈ విషయాన్ని తప్పుడు దృష్టితో చూపించే ప్రయత్నం వైసీపీ ప్రభుత్వం చేస్తోందని ఎమ్మెల్యే బోడే విరుచుకుపడ్డారు. అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల పాలనపై కాకుండా గత ప్రభుత్వ నాయకులపై కేసులు పెట్టి ఏదో ఒక నెపంతో శిక్షించే విషయం పైనే ఎక్కువ శ్రద్ధ పెడుతుందనే విషయంపై బోడె ప్రసాద్ ఘాటుగా స్పందించారు. గత ప్రభుత్వ పాలనలో నాయకులు తెలుగుదేశ పార్టీ కార్యాలయాలను విధ్వంసం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గన్నవరంలో పార్టీ కార్యాలయాలను దారుణంగా విధ్వంసం చేశారన్నారు. గత ప్రభుత్వ నేతలు తెలుగుదేశం పార్టీకి సంబంధించిన కార్లను తగలబెట్టి విధ్వంస చర్యలకు పాల్పడ్డారన్నారు. కార్లని తగలబెట్టి వికృత చర్యలన్నింటినీ పలు వార్తా చానెల్స్ లైవ్‌లో చూపించినప్పటికీ దాడికి పాల్పడిన వారిపై ఎటువంటి చర్యలు గత ప్రభుత్వం తీసుకోలేదన్నారు. వారిపై చిన్న చిన్న కేసులు పెట్టి దాడికి పాల్పడిన వారిని రక్షించుకున్నారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇంటిపై జోగి రమేష్ దాడి చేయడం నిజం కాదా అని నిలదీశారు. అప్పట్లో శిక్ష నుంచి తప్పించుకున్నారన్నారు. అప్పుడు చేసిన తప్పులకు, దాడులకి ప్రతిఫలంగా ఇప్పుడు శిక్ష పడే సమయం వచ్చిందన్నారు. మొన్నటి ఎన్నికల సమయంలో పెనమలూరులో ఎప్పుడూ లేని విధంగా వైసీపీ ప్రభుత్వం అల్లర్లకు దిగిందన్నారు. ఇంతకుముందు ఎన్నడూ పెనమలూరులో ఇలాంటి గందరగోళ అల్లర్లు లేవన్నారు.

వైసీపీ నేతలు తీవ్ర అలజడులు ఎన్నికల సమయంలో సృష్టించారన్నారు. రాళ్లు విసరడం వంటి వికృత అలజడులు సృష్టించారని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. అటువంటి క్లిష్ట సమయంలో అన్ని కష్టాలకు ఎదురు తిరిగి తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడి ఎదుర్కొన్నాయన్నారు. అయినా చివరికి వైసీపీ నేతల అల్లర్ల వల్ల వేలాది ఓట్లు ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం నష్టపోయిందన్నారు. అన్ని సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టో ప్రకారం ప్రజల అంచనాలని నిరాశపరచకుండా కూటమి ప్రభుత్వం ఖచ్చితంగా అమలు చేస్తుందని బోడే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన తాడిగడప నాయకుడు తాతపూడి గణేష్, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇంటర్ ఫలితాల్లో గిద్దలూరు గ్రేట్

## విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, (చైతన్యరథం): ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాల్లో గిద్దలూరు నియోజకవర్గ విద్యార్థులు తమ ప్రతిభను రాష్ట్ర స్థాయిలో నిరూపించినందుకు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఒక ప్రకటనలో విడుదల చేస్తూ విజయవాడలోని ప్రముఖ కార్పొరేట్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న గిద్దలూరు పట్టణానికి చెందిన యశ్వంత్ నాయక్ ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సర పరీక్షల్లో 470కు 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించారని తెలిపారు. అశ్రీష 466 మార్కులతో రెండవ ర్యాంకు, సాయి మోహిత 465 మార్కులతో మూడవ ర్యాంకు సాధించారని పేర్కొన్నారు. ఇంతటి ప్రతిభ గిద్దలూరు విద్యార్థులు సాధించడమంటే, ఈ నియోజకవర్గంలో విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు ఎంత ఉన్నతంగా ఉన్నాయనే విషయాన్ని స్పష్టంగా చూపుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత ఈ విజయంలో కీలకపాత్ర పోషించాయని అభిప్రాయపడ్డారు.




# శ్రీవారి మొక్కు చెల్లించుకున్న అన్నా కొణిదెల

### తిరుమలలో టీటీడీ నిబంధనల ప్రకారం డిక్లరేషన్ పత్రాలపై సంతకం శ్రీ వరాహ స్వామివారి దర్శనం... పద్మావతి కళ్యాణ కట్టలో తలనీలాలు సమర్పణ

తిరుమల, (చైతన్యరథం0: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సతీమణి అన్నా కొణిదల ఆదివారం సాయంత్రం తిరుమలకు



చేరుకున్నారు. కొద్ది రోజుల కిందట సింగపూర్‌లో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదం నుంచి పవన్ కల్యాణ్ దంపతుల కుమారుడు మార్క్ శంకర్ ప్రాణాలతో బయటపడ్డాడు. తమ బిడ్డకు దైవ కృపతో పునర్జన్మ లభించినట్లయిందని, ఈ సందర్భంగా కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అన్నా కొణిదల మొక్కుకున్నారు. శనివారం అర్ధరాత్రి సింగపూర్ నుంచి పవన్ కల్యాణ్, అన్నా తమ బిడ్డను తీసుకొని హైదరాబాద్‌కు చేరుకున్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారి మొక్కులు చెల్లించుకొనేందుకు అన్నా కొణిదల తిరుమలకు చేరుకున్నారు. టీటీడీ నిబంధనలు అనుసరిస్తూ – గాయత్రి సదనంలో అధికారుల సమక్షంలో డిక్లరేషన్ పత్రాలపై సంతకం చేశారు. అనంతరం శ్రీ వరాహ స్వామి వారి దర్శనానికి వెళ్లారు. స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శ్రీ వరాహ స్వామి వారి దర్శనం తరవాత పద్మావతి కళ్యాణ కట్టకు చేరుకున్నారు. అక్కడ భక్తులందరితోపాటు తలనీలాలు సమర్పించారు. సుప్రభాత సమయంలో సోమవారం వేకువజామున శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనానికి వెళ్తారు. సుప్రభాత సమయంలో స్వామి వారిని దర్శించుకుంటారు. టీటీడీ అధికారులకు నిత్యాన్నదానానికి విరాళం అందిస్తారు. తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో అన్న ప్రసాదం స్వీకరిస్తారు.




# చెంచురామయ్య స్ఫూర్తితో ఉదయగిరి అభివృద్ధికి కృషి

### చిరస్మరణీయుడు చెంచురామయ్య
### 22వ వర్ధంతి సభలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్

ఉదయగిరి, (చైతన్యరథం): గండిపాలెం రిజర్వాయర్ సాధనకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే దివంగత నేత పొన్నుబోయిన చెంచురామయ్య 22వ వర్ధంతి కార్యక్రమం ఆయన కుమారుడు మాజీ జడ్పీ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయగిరి పట్టణ పరిధిలోని చంచల బాబు గెస్ట్ హౌస్ నందు ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ శ్రీమతి ప్రవీణ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రియతమ నాయకులు దివంగత నేత మాజీ ఎమ్మెల్యే పొన్నుబోయిన చెంచురామయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఆదర్శనీయుడు పొన్నుబోయిన చెంచురామయ్య అన్నారు. ఆయన స్ఫూర్తితో కలిసికట్టుగా ముందుకు నడిచి ఉదయగిరిని అభివృద్ధి పథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు. సుమారు 50 సంవత్సరాల క్రితం బీసీ నాయకుడు ఎమ్మెల్యేగా గెలుపొంది మెట్ట ప్రాంతం పై అసెంబ్లీలో గళం విప్పి గండిపాలెం రిజర్వాయర్ ను సాధించారు అంటే చాలా గొప్ప విషయం అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు క్యాబినెట్‌లోకి రమ్మని ఆహ్వానించినప్పటికీ తనకు మంత్రి పదవి వద్దని, నేను వరి అన్నం తింటున్నాను, మా ప్రాంత ప్రజలు సంగటి తింటున్నారు. విశాలమైన భూభాగం కలిగినప్పటికీ తాగు త్రాగునీరు లేక అలమటిస్తున్నారు. గండిపాలెం రిజర్వాయర్, నక్కల గండి, బసినేనిపల్లి రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని పట్టుబట్టి ఆ కాలంలోనే ఇరిగేషన్ ప్రాజెక్టులో సాధించిన నేతగా రైతన్నల గుండెల్లో స్థిరంగా నిలిచి ఉన్నారని, అటువంటి నేత వర్ధంతిని జరుపుకోవడం, ఆ కార్యక్రమంలో పాల్గొనడం, ఈ సభలో ఆయన కుమారుడు ఉండడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆయన విగ్రహాలను గండిపాలెం రిజర్వాయర్ ప్రాజెక్టు వద్ద మరియు ఉదయగిరి లోని ట్యాంకుబండ పై ఏర్పాటు చేసుకొని ఆయనను స్మరించుకోవాలన్నారు. చెంచురామయ్య తర్వాత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, హయాంలో చెరువులు అభివృద్ధి చెందాయి అన్నారు. ఆ తరువాత ఈ ప్రాంతం వివక్షకు గురైందన్నారు. సోమశిల హై లెవెల్ కెనాల ద్వారా నియోజకవర్గంలోని రెండు మండలాలకు అరకోరాగా నీరు అందుతుంది, తప్పనిచ్చి మనకు సరైన ప్రాజెక్టులు లేవు అన్నారు. కనీసం త్రాగు నీరు కూడా లేక కొన్ని గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వాటిని అధిగమించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నానని, సోమశిల జలాల ద్వారా ఇంటింటికీ కొళాయి ఏర్పాటు చేస్తే తప్ప మంచినీటి సమస్య తీరదన్నారు. ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. మదర్ ప్లాంట్ల వ్యవహారం ప్రారంభ దశలో ఆగిపోయి ఉందన్నారు. వీటన్నిటిని అధిగమించి ఉదయగిరి అభివృద్ధి పదంలో నడవాలి అంటే తెలుగుదేశం జెండా ఉదయగిరి కోటపై రెపరెపలాడుతూనే ఉండాలన్నారు. అంతకుముందు మాజీ జెడ్పి చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్ మాట్లాడుతూ నాటి కాలంలో మా తండ్రి చెంచురామయ్య నేడు ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ మెట్ట ప్రాంతం పై అసెంబ్లీలో గళం విప్పారని, ఉదయగిరి అభివృద్ధి కాకర్లతోనే సాధ్యమన్నారు. ఎలాంటి ఆర్భాటాలు లేకుండా సామాన్యుడి వలె అందరితో కలిసిపోతూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉండే ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అని కొనియాడారు. ముందుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శ్రీమతి ప్రవీణ దంపతులకు ఘన స్వాగతం పలికి శాలువా పూలమాలలతో పొన్నుబోయిన చంచల బాబు ఘనంగా సన్మానించారు. టీడీపీ మండల కన్వీనర్ సిహెచ్ బయన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి ఎస్ కే రియాజ్ నల్లి పోగు రాజా నల్లి పోగు నరసింహులు చీకటి రవీంద్రబాబు బుజ్జం వెంకటకృష్ణారెడ్డి గూడా నరసారెడ్డి డేగ మధు యాదవ్ ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.






# టీటీడీపై భూమన దుష్ప్రచారం

### కరుణాకరరెడ్డిపై క్రిమినల్ కేసు పెట్టాలని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ డిమాండ్

రాయదుర్గం, (చైతన్యరథం): టిటిడి పవిత్రతను పనిగట్టుకుని దెబ్బతీయటానికి ప్రయత్నిస్తున్న వైకాపా నాయకుడు భూమన కరుణాకరరెడ్డిపై క్రిమినల్ కేస్ నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ



శ్రీనివాసులు డిమాండ్ చేశారు. రాయదుర్గం నియోజకవర్గ పరిధిలోని కనేకల్లులో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ... టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాలపై దుప్ప్రచారం చేయటం సిగ్గుచేటన్నారు. అత్యంత పురాతనమైన హైందవ మతాన్ని ఆచరించేవారు ఆ దేవదేవుడు, కలియుగ ప్రత్యక్ష దైవమైన ఆ వెంకటేశ్వరస్వామిని అత్యంత భక్తి శ్రద్ధలతో, విశ్వాసంతో ఆరాదిస్తున్నారన్నారు. వారి మనోభావాలు, టిటిడి పవిత్రతను దెబ్బతినేలా వ్యాఖ్యలు చేయడం హిందూమత విశ్వాసాలను కించపరచడమేనన్నారు. ప్రతి ఒక్కరు తమ మతాన్ని ఏ విధంగా ప్రేమిస్తూ, ఇతరుల మతాలను ఏవిధంగా గౌరవిస్తారో తాను అలాగే చేస్తానన్నారు. అయితే వైకాపాకు చెందిన జగన్, కరుణాకర్ రెడ్డిలు అటూ, ఇటూ కానివారని తెలియచేసారు. ఇంట్లో క్రైస్తవ మతాన్ని అనుసరిస్తూ... బయట తాము హిందువుల మంటూ మభ్యపెట్టాడానికి ప్రయత్నిస్తూన్నారన్నారు. ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. హిందువుల మనోభావాలను దెబ్బాతీసేలా వ్యాఖ్యలు చేస్తున్న కరుణాకరరెడ్డి ని వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహ రెడ్డి మోకాలి శస్త్ర చికిత్స జరిగి కోలుకుంటున్న తరుణంలో ఆదివారం స్టార్ హాస్పిటల్ హైదరాబాద్‌లో కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి గారు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జిల్లా అధ్యక్షుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, ఆర్ శ్రవణ్ రాజ్ రెడ్డి పరామర్శించారు

# టీడీపీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలి

### కార్యకర్తలే పార్టీకి బలం : ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, (చైతన్యరథం): గ్రామ స్థాయిలో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేసేందుకు కమీటీల నిర్మాణం అత్యవసరమని జనార్దన్ అన్నారు. ఒంగోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 9,11,12 డివిజన్ లలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించి బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో కుటుంబ సాధికార సారధుల నియామకం ఎంత ముఖ్యమో వివరించారు. కుటుంబ సాధికార సారధుల నియామకం త్వరగా పూర్తి చేయాలని అని తెలిపారు. పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి నుంచి డివిజన్ స్థాయికి వ్యూహాత్మకంగా కార్యాచరణ రూపొందించాలని జనార్ధన్ అన్నారు. పార్టీకి కార్యకర్తలే అసలైన బలం, స్థానికంగా టీడీపీ మరింత బలోపేతం కావాలంటే, ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిర్వర్తించాలి. ప్రతి డివిజన్, ప్రతి బూత్ స్థాయిలోనూ టిడిపి శ్రేణులు సమర్థవంతంగా పని చేయాలని కోరారు. "కుటుంబ సాధికార సారధుల నియామకం ద్వారా డివిజన్ స్థాయిలో మరింత బలమైన నేతలను సమకూర్చుకోవాలన్నారు. ప్రభుత్వ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మనపై ఉందని, ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.డివిజన్ లో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే జనార్దన్ తెలిపారు. వివాదాలకు తావులేకుండా నియామకాలు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



# రోడ్డు ప్రమాదం.. బాధాకరం

### సానుభూతి తెలిపిన పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తి, (చైతన్యరథం): సత్య సాయి జిల్లా పరిగి మండల సమీపంలోని జాతీయ రహదారి పై ధనాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రొద్దం మండలానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. వీరితో పాటు వీరు ప్రయాణిస్తున్న ఆటోలో మరో 8 మందికి తీవ్ర గాయాలు కావడంతో వారిని హుటాహుటిన హిందూపురం ఆసుపత్రికి తరలించి వారికి ప్రత్యేక వైద్య చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాద ఘటనపై మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ ప్రమాద ఘటన అత్యంత బాధాకరమని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారు ఆవేదన వ్యక్తం వ్యక్తం చేశారు. పెనుగొండ నియోజకవర్గం రొద్దం మండలం దొడగట్టు గ్రామానికి చెందిన 13 మంది ఆటోలో కోటిపి చౌడేశ్వరాలయానికి దర్శనం కోసం వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా పరిగి జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఆటోను ఢీకొనడంతో అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు మిగతా వారికి తీవ్ర గాయాలు కావడంతో వారిని హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సమాచారం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పెనుగొండ నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర బీసీ ,చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ తో ప్రమాద ఘటన వివరాలను ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉండి , గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు మంత్రినీ కోరారు.

# టీటీడీపై అసత్య ఆరోపణలు...గోమరణాలపై తప్పుడు ప్రచారం

### భూమన తీరుపై ఎమ్మెల్యే బండారు ఖండన

తిరుపతి, (చైతన్తరథం):తిరుమల తిరుపతి దేవస్థానంపై అసత్య ఆరోపణలు చేసి మతవిద్వేషాలు రెచ్చగొట్టే కుట్రలో భాగంగా వ్యవహరిస్తున్నారని శింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ గారు భూమన కరుణాకరరెడ్డిని తీవ్రంగా ఖండించారు. ఆయన చేసిన ఆరోపణలు టీటీడీ పరువు, విశ్వసనీయతను దిగజార్చే కుట్రలో భాగంగా ఉన్నాయని ఆమె మండిపడ్డారు.కరుణాకర రెడ్డి గోశాలలో 100 ఆవులు చనిపోయాయని ఆరోపించిన విషయంపై స్పందించిన శ్రావణి శ్రీ గారు, ఆ ఆరోపణ పూర్తిగా అవాస్తవమని తెలిపారు. గత ఐదేళ్ల గణాంకాల ప్రకారం వృద్ధాప్యం, డెలివరీ సమస్యలు, వ్యాధుల కారణంగా నెలకు సగటున 10 ఆవులు మృతి చెందుతుంటాయని స్పష్టం చేశారు. గత మూడు నెలల్లో 40 ఆవుల మృతులు ఈ సహజ కారణాలవల్లే జరిగినవని చెప్పారు. కరుణాకర్ రెడ్డి ప్రెస్ మీట్‌లో చూపిన ఫోటోలు టీటీడీ గోశాలకు సంబంధించినవీ కావని, అవి మరెక్కడివో అని ఆమె పేర్కొన్నారు.టీటీడీ గోశాల నిర్వహణ పట్ల దేవస్థానం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని, 260 మందికిపైగా సిబ్బంది రోజూ గోవుల సంరక్షణ చేస్తూ సేవలందిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి గోవుకు జియో ట్యాగ్ చేసి నిరంతర పర్యవేక్షణ కొనసాగుతున్నదని పేర్కొన్నారు. శుభ్రత, బ్లీచింగ్ వంటి పనులు ప్రతిరోజూ జరుగుతున్నాయని వివరించారు.సహజ



మరణాలకు పోస్టుమార్టం చేయడం సాధ్యపడదని, అనుమానాస్పద పరిస్థితుల్లో మాత్రమే అది చేస్తారని స్పష్టం చేశారు. అలాగే జనన, మరణాల రిజిష్టర్‌ను ప్రతిరోజూ నిబంధనల ప్రకారం నమోదు చేస్తున్నప్పటికీ, రికార్డులపై తప్పుడు ప్రచారం చేయడం దురుద్దేశపూర్వకమని అభిప్రాయపడ్డారు.కరుణాకరరెడ్డి గతంలో తాను నాస్తికుడినని ప్రకటించడమే కాకుండా, "అదో నల్లరాయి.. దానికి చెప్పు విసిరితే ఏమవుతుందంటూ" వంటి వ్యాఖ్యలు చేసిన సందర్భాలను గుర్తుచేశారు. ఆయన టీటీడీ ఛైర్మన్‌గా ఉన్న సమయంలో జరిగిన అవినీతి, అపచారాలను ప్రస్తావిస్తూ, ఇప్పుడు పునఃరంగ ప్రవేశం చేసి మళ్లీ దేవస్థానాన్ని దెబ్బతీసే కుట్రలో ఉన్నారని ఆమె ఆరోపించారు. మతవిద్వేషాలు రెచ్చగొట్టేలా, కోటిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా జరుగుతున్న ఈ దుష్ప్రచారంపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముంబై ఎట్టకేలకు ఢిల్లీపై విజయం

## ముంబై ఇండియన్స్ ఎట్టకేలకు విజయం సాధించింది



ఐపీఎల్ 2025 సీజన్‌లో ముంబై ఇండియన్స్ ఎట్టకేలకు విజయం సాధించింది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో ఆదివారం ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ముంబై ఇండియన్స్ 12 పరుగుల తేడాతో గెలుపొందింది. ఇంపాక్ట్ ప్లేయర్ కర్ణ్ శర్మ(3/36) మూడు వికెట్లతో పాటు ముంబై ఇండియన్స్ ఫీల్డింగ్ ఆ జట్టు విజయానికి కారణమైంది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 205 పరుగుల భారీ స్కోర్ చేసింది. తిలక్ వర్మ(33 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లతో 59) హాఫ్ సెంచరీతో చెలరేగగా.. ర్యాన్ రికెల్టన్(25 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 41), సూర్యకుమార్ యాదవ్(28 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లతో 40), నమన్ ధీర్(17 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 38 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో కుల్దీప్ యాదవ్(2/23), విప్రజ్ నిగమ్(2/41) రెండేసి వికెట్లు తీయగా.. ముఖేష్ కుమార్‌కు ఓ వికెట్ దక్కింది.

అనంతరం ఢిల్లీ క్యాపిటల్స్ 19 ఓవర్లలో 193 పరుగులకు ఆలౌటై ఓటమిపాలైంది. ఇంపాక్ట్ ప్లేయర్ కరుణ్ నాయర్(40 బంతుల్లో 12 ఫోర్లు, 5 సిక్స్‌లతో 89) విధ్వంసకర హాఫ్ సెంచరీతో రాణించినా ఫలితం లేకపోయింది. అభిషేక్ పోరెల్(25 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 33) పర్వాలేదనిపించాడు. ముంబై ఇండియన్స్ బౌలర్లలో కర్ణ్ శర్మ మూడు వికెట్లు తీయగా.. మిచెల్ సాంట్నర్ రెండు వికెట్లు పడగొట్టాడు. బుమ్రా, దీపక్ చాహర్ తలో వికెట్ తీసారు.

### 3 బంతుల్లో మూడు రనౌట్స్..

జస్‌ప్రీత్ బుమ్రా వేసిన 19వ ఓవర్‌లో చివరి మూడు బంతులకు వరుసగా అషుతోష్ శర్మ(17), కుల్దీప్ యాదవ్(1), మోహిత్ శర్మ(0) రనౌటవ్వడం ఢిల్లీ క్యాపిటల్స్ కొంపముంచింది. చివరి 12 బంతుల్లో ఢిల్లీ విజయానికి 23 పరుగులు అవసరమయ్యాయి. అషుతోష్ శర్మ క్రీజులో ఉండటంతో ఢిల్లీ గెలుస్తుందని అంతా అనుకున్నారు. బుమ్రా వేసిన 19వ ఓవర్ తొలి మూడు బంతుల్లో రెండు బౌండరీలు బాదిన అషుతోష్ శర్మ.. నాలుగో బంతికి క్విక్ డబుల్ తీసే క్రమంలో రనౌటయ్యాడు.



విల్ జాక్స్ అద్భుతంగా బంతిని కీపర్ రికెల్టన్‌కు అందివ్వగా.. అషుతోష్ శర్మ రనౌట్‌గా వెనుదిరిగాల్సి వచ్చింది. ఆ మరుసటి బంతికి కుల్దీప్ యాదవ్ సైతం క్విక్ డబుల్ తీయబోయి రనౌటయ్యాడు. మోహిత్ శర్మ(0)ను సాంట్నర్ సూపర్ త్రోతో రనౌట్ చేయడంతో ముంబై ఇండియన్స్ విజయం లాంఛనమైంది.

### టర్నింగ్ పాయింట్ అదే..

ఓపెనర్ జేక్ ఫ్రెజర్ గోల్డెన్ డక్ అయినా.. కరుణ్ నాయర్, అభిషేక్ పోరెల్ రెండో వికెట్‌కు 119 పరుగుల భాగస్వామ్యాన్ని అందించారు. కానీ కర్ణ్ శర్మ ఈ భాగస్వామ్యాన్ని విడదీసాడు. అభిషేక్ పోరెల్‌ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ మరుసటి ఓవర్‌లోనే కరుణ్ నాయర్‌ను మిచెల్ సాంట్నర్ ఔట్ చేయగా.. అక్షర్ పటేల్(9)ను బుమ్రా పెవిలియన్ చేర్చాడు. ట్రిస్టన్ స్టబ్స్(1), కేఎల్ రాహుల్(15)లను కరుణ్ శర్మ వరుస ఓవర్లలో పెవిలియన్ చేర్చి మ్యాచ్‌ను తమవైపు మలుపు తిప్పాడు.

# రాజస్థాన్ రాయల్స్‌పై ఆర్‌సీబీ ఘన విజయం!





ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) మరో విజయాన్నందుకుంది. సొంతగడ్డపై తడబడుతున్న ఆర్‌సీబీ.. ప్రత్యర్థి వేదికలపై తమ జైత్రయాత్రను కొనసాగిస్తోంది. రాజస్థాన్ రాయల్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఆర్‌సీబీ 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. పర్యావరణ పరిరక్షణ క్యాంపెయిన్‌లో భాగంగా ఈ మ్యాచ్‌ను గ్రీన్ జెర్సీలో ఆడిన ఆర్‌సీబీ.. తమ రికార్డ్‌ను మెరుగుపరుచుకుంది. గ్రీన్ జెర్సీలో ఐదో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. మరోవైపు చెత్త ఫీల్డింగ్‌తో రాజస్థాన్ రాయల్స్ విజయవకాశాలను చేజార్చుకుంది. 6 క్యాచ్‌లతో పాటు ఒక రనౌట్ అవకాశాన్ని చేజార్చుకొని మూల్యం చెల్లించుకుంది.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 173 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్(47 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 75) హాఫ్ సెంచరీతో రాణించగా.. రియాన్ పరాగ్(22 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 30), ధ్రువ్ జురెల్(23 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 35 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడారు. ఆర్‌సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్, యశ్ దయాల్, జోష్ హాజెల్ వుడ్, కృనాల్ పాండ్యా తలో వికెట్ తీసారు.

అనంతరం ఆర్‌సీబీ 17.3 ఓవర్లలో వికెట్ నష్టానికి 175 పరుగులు చేసి గెలుపొందింది. విరాట్ కోహ్లీ(45 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 62 నాటౌట్), ఫిల్ సాల్ట్(33 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్స్‌లతో 65) హాఫ్ సెంచరీలతో రాణించారు. దేవదత్ పడిక్కల్(28 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 40 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో కుమార్ కార్తికేయ ఒక్కడే వికెట్ తీసాడు.

### కొంపముంచిన రియాన్ పరాగ్..

లక్ష్యఛేదనలో ఆర్‌సీబీకి ఓపెనర్లు ఫిల్ సాల్ట్, విరాట్ కోహ్లీ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. తొలి ఓవర్‌లోనే సిక్స్ బాది ఫిల్ సాల్ట్ తన దూకుడు మొదలు పెట్టాడు. అయితే జోఫ్రా ఆర్చర్‌లో అతను ఇచ్చిన కష్టతరమైన క్యాచ్‌ను బౌండరీ లైన్ వద్ద హెట్‌మైర్ అందుకోలేకపోయాడు. సందీప్ శర్మ వేసిన మరుసటి ఓవర్‌లో కోహ్లీ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను రియాన్ పరాగ్ నేలపాలు చేశాడు. అప్పటికీ విరాట్ కోహ్లీ చేసింది 7 పరుగులు మాత్రమే. ఈ క్యాచ్ డ్రాప్ మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది.

అదే ఓవర్ ఐదో బంతికి ఫిల్ సాల్ట్ ఇచ్చిన రిటర్న్ క్యాచ్‌ను సందీప్ శర్మ అందుకోలేకపోయాడు. సందీప్ శర్మ వేసిన 6వ ఓవర్‌లో ఫిల్ సాల్ట్ ఇచ్చిన క్యాచ్‌తో పాటు రనౌట్ అవకాశాన్ని యశస్వి జైస్వాల్ వృథా చేశాడు. దాంతో పవర్ ప్లేలో ఆర్‌సీబీ వికెట్ నష్టపోకుండా 65 పరుగులు చేసింది. పవర్ ప్లేలోనే ఆర్‌సీబీ బ్యాటర్లు ఇచ్చిన 4 అవకాశాలను రాజస్థాన్ రాయల్స్ ఆటగాళ్లు అందిపుచ్చుకోలేకపోయారు.

ఫిల్ సాల్ట్ విధ్వంసం..

హసరంగా బౌలింగ్‌లో బౌండరీ బాది ఫిల్ సాల్ట్ 28 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ మరుసటి ఓవర్‌లోనే ఫిల్ సాల్ట్‌ను కార్తికేయ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చి తొలి వికెట్‌కు నమోదైన 92 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు. క్రీజులోకి వచ్చిన పడిక్కల్ సాయంతో కోహ్లీ ఆచితూచి ఆడాడు. పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు బ్యాటింగ్ చేసిన కోహ్లీ.. హసరంగా బౌలింగ్‌లో సిక్స్ బాది 39 బంతుల్లో హాఫ్ సెంచరీ అందుకున్నాడు. పడిక్కల్ ఇచ్చిన క్యాచ్‌ను తీక్షణ నేలపాలు చేశాడు. ఈ అవకాశంతో చెలరేగిన అతను సందీప్ శర్మ బౌలింగ్‌లో బౌండరీ బాది ఆర్‌సీబీ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

### జిడ్డు బ్యాటింగ్..

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ తమ ఇన్నింగ్స్‌ను నెమ్మదిగా ప్రారంభించింది. పిచ్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉండటంతో రాజస్థాన్ ఓపెనర్లు సంజూ శాంసన్, యశస్వి జైస్వాల్ ఆచితూచి ఆడారు. యశస్వి దూకుడుగా ఆడినా.. సంజూ తీవ్రంగా తడబడ్డాడు. దాంతో పవర్ ప్లేలో రాజస్థాన్ వికెట్ నష్టపోకుండా 45 పరుగులే చేసింది. పవర్ ప్లే ముగిసిన వెంటనే స్పిన్నర్ కృనాల్ పాండ్యాను రంగంలోకి దించిన రజత్ పటీదార్.. ఆశించిన ఫలితాన్ని రాబట్టాడు. సంజూ శాంసన్‌ను కృనాల్ స్టంపౌట్‌గా పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి వచ్చిన రియాన్ పరాగ్‌తో కలిసి యశస్వి తన దూకుడు కొనసాగించాడు.

సుయాశ్ శర్మ వేసిన 10వ ఓవర్‌లో వరుస బంతుల్లో జైస్వాల్, రియాన్ పరాగ్ ఇచ్చిన క్యాచ్‌లను ఆర్‌సీబీ ఆటగాళ్లు నేలపాలు చేశారు. ఆర్‌సీబీ స్పిన్నర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో రాజస్థాన్ పరుగుల వేగం తగ్గింది. కృనాల్ పాండ్యా వేసిన 13వ ఓవర్ తొలి బంతిని సింగిల్ తీసిన జైస్వాల్ 35 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇదే ఓవర్ ఆఖరి బంతికి జైస్వాల్ కొట్టిన భారీ సిక్సర్‌ను బౌండరీ లైన్‌పై ఫిల్ సాల్ట్ అడ్డుకున్నాడు.

### చెలరేగిన ధ్రువ్ జురెల్

సూపర్ మ్యాన్‌లా గాల్లోకి ఎగిరి బంతిని పట్టి గ్రౌండ్‌లోకి విసిరేసాడు. దాంతో సిక్సర్ కాస్త సింగిల్‌గా మారింది. రియాన్ పరాగ్(30)ను యశ్ దయాల్ ఔట్ చేయగా.. జైస్వాల్ ఇచ్చిన మరో కష్టతరమైన క్యాచ్‌ను లివింగ్ స్టోన్ వదిలేసాడు. జైస్వాల్‌ను హాజెల్ వుడ్ ఎల్బీగా పెవిలియన్ చేర్చగా.. 11 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ధ్రువ్ జురెల్ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను విరాట్ కోహ్లీ చేజార్చాడు. ఈ అవకాశంతో అతను చెలరేగాడు. భారీ షాట్లతో 35 పరుగులతో అజేయంగా నిలిచి జట్టుకు 173 పరుగుల పోరాడే లక్ష్యాన్ని అందించాడు.